TITLE CODE: APTEL16281
తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ
సంపుటి : 01 | సంచిక : 108 | ఎడిటర్ : ఎం. రమేష్ | మంగళవారం, మార్చి 19, 2024 | పేజీలు : 04 | వెల రూ. 5.00/-

## మూడోసారి గెలుపు..
# బీజేపీదే



- తెలంగాణ వికాసం కోసం బీజేపీకి ఓటేయండి
- తాను మహిళా శక్తిని నమ్ముకున్నాను
- రోజురోజుకు పెరుగుతున్న బీజేపీ బలం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ అవినీతి పార్టీలే
- లిక్కర్ కేసుతో ఢిల్లీకి చేరిన అవినీతి డబ్బు
- కవిత కేసుపై జగిత్యాల సభలో ప్రధాని మోడీ ప్రస్తావన

జగిత్యాల,మార్చి18(పీపుల్స్ మోటివేషన్) :

రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను ఓడించి తెలంగాణ వికాసం కోసం బీజేపీకి ఓటు వేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని జగిత్యాలలో జరిగిన విజయసంకల్ప సభలో మోదీ మాట్లాడారు. తెలంగాణలో బీజేపీకి రోజురోజుకి ఆదరణ పెరుగుతోందన్నారు. మే13న తెలంగాణ ప్రజలు చరిత్ర సృష్టిస్తారని.. వికాసం కోసం బీజేపీకి ఓటు వేయాలన్నారు. జూన్4న వచ్చే ఫలితాల్లో ఎన్డీయే 400 సీట్లు గెలవాలని ఆకాంక్షించారు. తనకు మద్దతుగా నిలవాలంటే తెలంగాణలో కూడా సీట్లు గెలవాల్సి ఉందని అన్నారు. ప్రజలంతా తనకు మద్దతు కోసం బిజెపిని గెలిపించాలన్నారు. కరీంనగర్ నుంచి బండి సంజయ్‌ను, నిజామాబాద్ నుంచి ధర్మపురి అర్వింద్‌ను, పెద్దపల్లి నుంచి గోమాస శ్రీనివాస్‌లను గెలిపించాలని ప్రధాని పిలుపునిచ్చారు.




5



## రష్యా అధ్యక్షుడుగా
# పుతిన్

- మరోమారు ఘన విజయం
- మరో ఆరేళ్లపాటు అధ్యక్షభవనంలో పుతిన్
- అత్యధిక కాలం అధ్యక్షుడిగా కొనసాగిన చరిత్ర

2




## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

పీపుల్స్ మోటివేషన్ తెలుగు దినపత్రికలో

నియోజకవర్గ ఇంచార్జ్‌లు
మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 80086 22746


# ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

**ఆరు రాష్ట్రాల్లో హోం సెక్రటరీల తొలగింపు**

న్యూఢిల్లీ, మార్చి18(పీపుల్స్ మోటివేషన్) :

లోక్ సభ ఎన్నికల సమీపిస్తున్న క్రమంలో ఎలక్షన్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆరు రాష్ట్రాలకు చెందిన హోంశాఖ సెక్రెటరీలను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గుజరాత్, ఉత్తర ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి ఆరు రాష్ట్రాల్లో హోంశాఖ కార్యదర్శిని తొలగిస్తూ భారత ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. అదనంగా మిజోరాం, హిమాచల్ ప్రదేశ్ లోని సాధరాణ పరిపాలన విభాగం కార్యదర్శిని కూడా తొలగించారు. పశ్చిమ బెంగాల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)ని తొలగించేందుకు ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. బృహన్ ముంబై మున్సిపల్ కమిషనర్ ఇక్బాల్ సింగ్ చాహల్ తో పాటు పలువురు అదనపు కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లను ఈసీఐ తొలగించింది. వీరితోపాటు మిజోరాం, హిమాచల్ ప్రదేశ లోని జీఏడీ కార్యదర్శులు, ముఖ్యమంత్రుల కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందిని తొలగించినట్లు తెలుస్తోంది.

# జగన్ ఎన్నికల ప్రచారానికి రంగం సిద్ధం

- మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్ర
- దాదాపు 21రోజులపాటు సాగనున్న పర్యటన

2




## ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ

10th / INTER-ALL GROUPS (EM/TM)

అర్హులు :
గ్రామ వాలంటీర్లు / ఆశా వర్కర్లు
డ్రైవింగ్ లైసెన్స్ / అంగన్‌వాడి జాబ్స్

A.P. OPEN SCHOOL SOCIETY

అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుటకు అర్హత కలదు.

- రెగ్యులర్ 10వ తరగతిలో 11 పేపర్లు పరీక్ష రాయాలి.
- కానీ ఓపెన్‌లో 5 పేపర్లు మాత్రమే పరీక్ష రాయాలి.
- రెగ్యులర్ 10వ తరగతిలో సమానమైన మరియు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ సొసైటీ (గవర్నమెంట్) వారు అందిస్తున్న ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు.
- ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు, ప్రమోషన్‌లకు మరియు ఇంటర్‌మీడియట్ చేరుటకు ఉపయోగపడును.
- సిలబస్ తక్కువ మరియు పాస్ కావడం సులభం.
- ఇంటర్ రెండు సంవత్సరాలు ఒకే సంవత్సరంలో ఖచ్చితంగా పాస్ అయ్యే అద్భుత అవకాశం.

### DEGREE & P.G. DISTANCE EDUCATION

విద్యార్థులకు డైరెక్టుగా డిగ్రీ చదివే అవకాశం మరియు డిగ్రీ అయిన విద్యార్థులకు పి.జి. చేసుకొనుటకు అవకాశం.
ఈ సదవకాశాన్ని విద్యార్థులు / గవర్నమెంటు మరియు ప్రైవేటు ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవచ్చు.

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| BA | ALL GROUP | T/M |
| B.COM | GENERAL COMUTER | TM/EM |
| BBA | Bacherlor of Business Administration | |

| COURSE | MIDIUM |
|---|---|
| B.LISC | E/M |
| M.LISC | E/M |

| COURSE | MIDIUM |
|---|---|
| MBA | E/M |
| MCA | E/M |

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| MA | MHRM | E/M |
| | ENGLISH | E/M |
| | TELUGU | - |
| | HINDI | - |
| | HISTORY | T/M |
| | ECONOMICS | T/M |
| | POLITICAL SCIENCE | T/M |
| | SOCIOLOGY | T/M |
| | SANKRIT | - |
| M.Com | Banking Accountancy | E/M |
| MSW | Master of Social Work | E/M |

- MA : JOURNALISM AND MASS COMMUNICATION
- DIPLOMA IN FOOD PRODUCTION (EM)
- CERTIFICATE COURSE IN HIV COUNSELLING
- CERTIFICATE COURSE IN HOTEL & HOSPITAL HOUSE KEEPING

FOR DETAILS : 77991 46971

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# రష్యా అధ్యక్షుడుగా పుతిన్

- మరోమారు ఘన విజయం
- మరో ఆరేళ్లపాటు అధ్యక్షభవనంలో పుతిన్
- అత్యధిక కాలం అధ్యక్షుడిగా కొనసాగిన చరిత్ర

**మాస్కో, మార్చి18(పీపుల్స్ మోటివేషన్) :**



రష్యా అధ్యక్షుడిగా పుతిన్ మరోమారు పగ్గాలు చేపట్టనున్నారు. ఆయన ఎన్నిక లాంఛనం కానుంది. రష్యా అధ్యక్షుడిగా వ్లాదిమిర్ పుతిన్ మరోసారి ఘన విజయం సాధించారు. మూడు రోజులుగా జరుగుతున్న రష్యా అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ఆదివారం ముగిసింది. ప్రాథమిక ఫలితాల ప్రకారం పుతిన్‌కు రికార్డు స్థాయిలో 87.8 శాతం ఓట్లు లభించినట్లు తెలుస్తున్నది. 24 ప్రాంతాల్లో ఓట్ల లెక్కింపును చేపట్టిన మీదట ఈ విషయం తేలింది. దీంతో ఆయన ఐదోసారి దేశాధ్యక్ష పదవిని చేపట్టనున్నారు. మార్చి 15న ప్రారంభమైన ఎన్నికల పోలింగ్ మూడు రోజుల పాటు జరిగి 17న ముగిశాయి. 1999 నుంచి దేశ అధ్యక్షుడిగా కొనసాగుతున్న పుతిన్.. తాజా విజయంతో మరో ఆరేండ్లపాటు అదే పదవిలో ఉండనున్నారు. దీంతో రష్యాలో ఎక్కువ కాలం అధ్యక్షుడిగా పనిచేసిన వ్యక్తిగా జోసెఫ్ స్టాలిన్‌ను అధిగమించనున్నారు. కాగా, ఈ ఎన్నికల్లో పుతిన్‌తో కలిపి నలుగురు అధ్యక్ష పదవికి పోటీపడ్డారు. అయితే ప్రధాన ప్రత్యర్థి అయిన నావల్నీ ఎన్నికలకు ముందే చనిపోవడంతో ఆయనకు అసలు పోటీయే లేకుండా పోయింది.మూడు రోజులుగా జరుగుతున్న రష్యా అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ఆదివారం ముగిసింది. ప్రాథమిక సమాచారం ప్రకారం అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు దాదాపు 88శాతం ఓట్లు లభించినట్లు తెలుస్తోంది. 24 ప్రాంతాల్లో ఓట్ల లెక్కింపును చేపట్టిన మీదట ఈ విషయం తేలింది. అసమ్మతి గళాన్ని ఉక్కుపాదంతో అణచివేస్తూ 24 ఏళ్ల పాలనను మరో ఆరేళ్లు కొనసాగింపజేసుకోవాలని పుతిన్ ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. చివరిరోజు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని, పుతిన్ విధానాలను వ్యతిరేకిస్తున్నవారు పోలింగ్ కేంద్రాలకు వచ్చి సంఘీభావం ప్రకటించాలని దివంగత విపక్ష నేత నావల్నీ మద్దతుదారులు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. పలు పోలింగ్ కేంద్రాల్లో దౌర్జన్యకాండ చోటుచేసుకుంది. కొన్నిచోట్ల బ్యాలెట్ పెట్టెల్లోకి ఇంకు, ఆకుపచ్చ రంగు యాంటీసెప్టిక్ ద్రావణాలను పోసేశారు. 16 నగరాల్లో 65 మంది నేతలు అరెస్టయ్యారు. బలమైన ప్రత్యర్థులు గానీ, బహిరంగంగా విమర్శించేవారు గానీ లేని కఠినమైన వాతావరణంలో ఎన్నికలు కొనసాగాయి. చివరిరోజు ఓటర్ల వెల్లువకు సంబంధించిన చిత్రాలు, వీడియోలను నావల్నీ మద్దతుదారులు సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. బెర్లిన్, పారిస్, మిలన్ తదితర నగరాల్లో ఉన్న రష్యా దౌత్య కార్యాలయాల్లో పెద్దఎత్తున ఓటర్ల సందడి కనిపించింది. మరోవైపు- ఉక్రెయిన్ నుంచి రష్యాపైకి డ్రోన్లు వెల్లువెత్తాయి.ఒకే పార్టీ లేదా వ్యక్తి దశాబ్దాల పాటు అధికారంలో కొనసాగడం ప్రజాస్వామ్య దేశాల్లో అరుదు. కానీ, పలు దేశాల పాలనా పగ్గాలు ఎక్కువకాలం కొందరి చేతుల్లోనే ఉండిపోతున్నాయి. తాజాగా జరిగిన రష్యా అధ్యక్ష ఎన్నికల్లో 87 శాతం ఓట్లతో పుతిన్ భారీ విజయం సాధించడం కూడా ఈ కోవలోకే వస్తుంది. తాజా ఫలితంతో మరో ఆరేళ్ల పాలనను ఆయన చేతుల్లోనే ఉంచుకోనున్నారు. గత 24 ఏళ్లుగా అధికారంలో కొనసాగుతోన్న ఆయన.. ఈ పదవీకాలం పూర్తయితే రష్యాను సుదీర్ఘకాలం పాలించిన నేతగా రికార్డు సృష్టించనున్నారు. ఈనేపథ్యంలో ఓ గూఢచారి నుంచి సుదీర్ఘకాలంగా దేశాన్ని పాలిస్తూ ఎదురులేని నేతగా పుతిన్ ఎదిగారు. పుతిన్ రష్యా పాలనా పగ్గాలు చేపట్టినప్పటినుంచి పలు దేశాల్లో అనేకమంది పాలకులు మారారు. ఆస్ట్రేలియన్ పార్లమెంట్‌లో అక్కడ మూడుసార్లు పాలకపక్షం మారగా, ఎనిమిది మంది ప్రధానులను చూసింది. అమెరికాలో ఐదుగురు అధ్యక్షులు మారారు. ఈ రెండున్నర దశాబ్దాల్లో బ్రిటన్‌కు ఏడుగురు వేర్వేరు ప్రధానులు వచ్చారు. భారత్‌లోనూ ముగ్గురు ప్రధానులు మారగా, మన్మోహన్ సింగ్, నరేంద్ర మోదీ పదేళ్ల చొప్పున అధికారంలో ఉన్నారు. న్యాయశాస్త్రం పూర్తిచేసిన పుతిన్.. 1975లో రష్యా గూఢచార సంస్థ కేజీబీలో చేరారు. 1991లో రాజకీయ ప్రవేశం చేసిన ఆయన.. సెయింట్ పీటర్స్‌బర్గ్ డిప్యూటీ మేయర్‌గా బాధ్యతలు చేపట్టారు. 1998లో రష్యా సెక్యూరిటీ సర్వీస్‌కు అధిపతిగా అప్పటి అధ్యక్షుడు బోరిస్ యెల్సిన్ నియమించారు. 1999లో అప్పటి ప్రధాన మంత్రిని తొలగించిన యెల్సిన్.. 46 ఏళ్ల పుతిన్‌ను ఆ స్థానంలో భర్తీ చేశారు. ఆ తర్వాత కొన్ని నెలలకే ఆయన రాజీనామా చేయడంతో తాత్కాలికంగా అధ్యక్ష బాధ్యతలను పుతిన్ చేపట్టారు. అనంతరం 2000లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో గెలవడంతోపాటు 2004లో రెండోసారి ఆ బాధ్యతల్లో కొనసాగారు. రాజ్యాంగం ప్రకారం.. వరుసగా మూడోసారి అధ్యక్షుడిగా కొనసాగే అవకాశం లేకపోవడంతో 2008లో ప్రధాని పదవి చేపట్టారు. ఈ సమయంలోనే అధ్యక్ష పదవీకాలాన్ని ఆరేళ్లకు పెంచుతూ రాజ్యాంగ సవరణ చేశారు. మళ్లీ 2012లో మరోసారి అధ్యక్ష పగ్గాలు చేపట్టిన పుతిన్.. 2018లో నాలుగోసారి ఎన్నికయ్యారు. తాజాగా 2024 ఎన్నికల్లో గెలుపుతో ఐదోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్న ఆయన.. మరో ఆరేళ్లు పాలించేందుకు సిద్ధమయ్యారు. ఇలా 1999లో తొలిసారి రష్యా పాలనా పగ్గాలు చేపట్టిన పుతిన్.. గత 24 ఏళ్లుగా ఆ దేశ ప్రధానిగా, అధ్యక్షుడిగా కొనసాగుతూనే ఉన్నారు. ఈ పూర్తి పదవీకాలం అధికారంలో కొనసాగితే.. 29ఏళ్లు సోవియట్‌ను పాలించిన జోసెఫ్ స్టాలిన్‌ను (1924 నుంచి 1953) అధిగమిస్తారు. దాంతో 200 ఏళ్లలో సుదీర్ఘకాలం రష్యాను పాలించిన నేతగా పుతిన్ రికార్డు సృష్టించనున్నారు.

# జగన్ ఎన్నికల ప్రచారానికి రంగం సిద్ధం

- మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్ర
- దాదాపు 21రోజులపాటు సాగనున్న పర్యటన

**అమరావతి, మార్చి18(పీపుల్స్ మోటివేషన్) :**

అధికార పార్టీ వైఎస్సార్‌సీపీ భారీ ఎన్నికల ప్రచారానికి సిద్ధం అవుతోంది. ఈ నెల 26 లేదంటే 27వ తేదీ నుంచి ఆ పార్టీ అధినేత, సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ప్రచారంలోకి దిగబోతున్నారు. మేమంతా సిద్ధం పేరుతో దాదాపు 21రోజులపాటు బస్సు యాత్ర కొనసాగనుంది. ఒక పార్లమెంటరీ స్థానం పరిధిలోని అన్ని నియోజకవర్గాలు కవర్ అయ్యేలా కొనసాగనుందని తెలుస్తోంది. ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం దాకా నెలరోజులపాటు మేమంతా సిద్ధం బస్సు యాత్ర కొనసాగనుంది. 2024 అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలతో ఏపీలో ఎన్నికల హడావిడి మొదలైంది. షెడ్యూల్ విడుదల అనంతరం దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేసింది. పార్టీలన్నీ ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతున్నాయి. ఈ ఎన్నికల రేసులో అన్ని పార్టీల కంటే ముందే అభ్యర్థులను ప్రకటించి, సిద్ధం సభలతో వరుస బహిరంగ సభలు నిర్వహించి దూకుడు ప్రదర్శించాడు. ఇప్పుడు ప్రచారం విషయంలో కూడా జగన్ అదే దూకుడు ప్రదర్శిస్తున్నాడు. 'మేమంతా సిద్ధం' పేరుతో బస్సు యాత్ర ప్రారంభించేందుకు సిద్ధమయ్యాడు జగన్. ఈ నెల 27న ప్రారంభం కానున్న జగన్ బస్సు యాత్ర ఇచ్ఛాపురం నుండి ఇడుపులపాయ వరకు సాగనుంది. ఈ యాత్ర జిల్లాల వారీగా పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో ఈ యాత్ర జరగనుంది.ఈ మేరకు రీజనల్ కోఆర్డినేటర్లతో సమావేశమైన జగన్ బస్సు యాత్ర షెడ్యూల్ ఫిక్స్ చేశాడు. ఎప్పుడూ లేని విధంగా ఈసారి పోలింగ్ తేదీకి 50రోజులకు పైగా గ్యాప్ ఉన్న నేపథ్యంలో జగన్ వీలైనన్ని ఎక్కువ రోజులు ప్రచారానికి కేటాయించాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల కోసం వైఎస్సార్‌సీపీ 175 మంది అభ్యర్థుల్ని ప్రకటించేసింది. మేనిఫెస్టో రూపకల్పన కూడా తుది దశకు చేరుకుంది. ఇక మిగిలిందల్లా.. ఎన్నికల ప్రచార శంఖారావం పూరించడం. అందుకోసం 'మేమంతా సిద్ధం' పేరుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్రను చేపట్టబోతున్నారు. మేమంతా సిద్ధం యాత్రలో భాగంగా.. ప్రతి రోజూ ఒక జిల్లాలో బస్సు యాత్ర కొనసాగనుంది. ఉదయం ఇంటరాక్షన్, మధ్యాహ్నం భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. తద్వారా ఈ యాత్రలో ప్రజలతో మమేకం అవుతూ.. ప్రజల నుంచి సలహాలు సూచనలు తీసుకోనున్నారాయన. తొలి విడతలో బస్సు యాత్ర, ఆతర్వాత ఎన్నికల ప్రచార సభలు నిర్వహించనున్నారు. ఇప్పటికే రీజియన్ల వారీగా ఇప్పటికే సిద్ధం పేరుతో సభలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు జిల్లాల వారీగా, పార్లమెంటు నియోజకవర్గాల్లో మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్రలు నిర్వహించబోతుంది వైఎస్సార్‌సీపీ. బస్సు యాత్ర సందర్భంగా పూర్తి క్షేత్రస్థాయిలోకి వైఎస్ జగన్ వెళ్లనున్నారు. బస్సు యాత్రపై, సభలపై పూర్తి వివరాలు రేపు వెల్లడిస్తామని వైఎస్సార్‌సీపీ చెబుతోంది. ఇక.. ఎన్నికల కార్యాచరణ రూపొందించుకోవడానికి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లతో ఇవాళ మధ్యాహ్నం ఆయన భేటీ కానున్నారు. జిల్లాలు.. నియోజకవర్గాల వారీగా సీఎం జగన్ ప్రచార పర్యటనలు ప్రధానాంశంగా ఈ భేటీ జరగనున్నట్లు పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ఏయే తేదీల్లో ఎక్కడెక్కడ పర్యటనలు కొనసాగాలి.. రూట్ మ్యాప్ ఎలా సాగాలి.. తదితర అంశాలపై ఈ కీలక సమావేశంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే.. మూడు పార్టీల కూటమి బండారాల్ని ప్రజల ముందు ఉంచేలా కార్యచరణ రూపకల్పన, జిల్లాల వారీగా పరిస్థితులపై కూడా చర్చించే అవకాశం కనిపిస్తోంది. ఎన్నికల ప్రచారంలో వైఎస్ జగన్ ఒక ట్రెండ్ సెట్టర్. గత ఎన్నికలప్పుడు.. విజయ శంఖారావం పేరుతో ఎన్నికల ప్రచారం నిర్వహించి 151 స్థానాలు దక్కించుకుని సూపర్ సక్సెస్ అయ్యారాయన. ఉత్తరాంధ్ర ఇచ్ఛాపురం నుంచి మొదలుపెట్టి.. రోడ్‌షోలు, బహిరంగ సభలతో జనాల్లోకి బలంగా దూసుకుపోయారు. ఈ క్రమంలో.. ఈసారి ఆయన ప్రచార శైలిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడం, పోలింగ్‌కు మరో 55 రోజులు ఉండడంతో వచ్చే రోజుల్లో వీలైనంతవరకు ప్రజల మధ్యనే ఉండేందుకు సీఎం జగన్ సన్నాహాలు చేసుకుంటున్నట్టు తెలిసింది. అయితే పాలనాపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండానే ఎన్నికల ప్రచార షెడ్యూల్‌ను వైఎస్సార్‌సీపీ రూపకల్పన చేయబోతోందని తెలుస్తోంది. దాదాపు ప్రతి నియోజకవర్గంలో ఆయన పర్యటిస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అలాగే.. అన్ని వర్గాలను కలవడం ద్వారా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి గురించి మరింత ముందుకు తీసుకెళ్లడానికి అవకాశం ఉంటుందని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# 400 సీట్లతో విజయం సాధిస్తాం














**కర్నాటకు ను ఎటిఎంగా మార్చిన కాంగ్రెస్**
**కన్నడనాట ప్రచారంలో ప్రధాని మోడీ**

**బెంగళూరు, మార్చి18(పీపుల్స్ మోటివేషన్) :**

లోక్ సభ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ బిజీగా ఉన్నారు. కర్ణాటక శివమొగ్గలో సోమవారం నాడు మోదీ పర్యటించారు. కర్ణాటక రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఏటీఎంగా మార్చిందని విమర్శించారు. ప్రతి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అబద్దాలు చెబుతోందని మోదీ స్పష్టం చేశారు. ఆ సంప్రదాయం కర్ణాటకలో కొనసాగిందని వివరించారు. లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి 400 సీట్లు గెలుచుకోబోతుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. కూటమి సీట్లు పెంచే బాధ్యత కర్ణాటక ప్రజలపై ఉందని వివరించారు. శివమొగ్గలో జరిగిన బహిరంగ సభ వేదికపై ప్రధాని మోదీ ప్రసంగించారు. 'జూన్ 4వ తేదీన 400 సీట్లతో ఎన్డీఏ కూటమి నిలుస్తోంది. ఇందులో కర్ణాటక ప్రజలపై పెద్ద బాధ్యత ఉంది. 400 సీట్లు ఎందుకు అంటే.. 400 అంటే వికసిత్ భారత్, వికసిత్ కర్ణాటక అని' ప్రధాని మోదీ స్పష్టం చేశారు. శక్తిని నాశనం చేస్తానని ఇండియా కూటమి ప్రతిజ్ఞ చేసింది. శక్తిపై వార్ అంటే మహిళలు, ఆడ బిడ్డలు, కన్న తల్లి అని స్పష్టం చేశారు. ముంబై శివాజీ పార్క్ నుంచి శక్తిని నాశనం చేయాలనే ప్రకటన వచ్చింది. ఆ మాటలు బాలాసాహెబ్ ఠాక్రే ఆత్మను క్షోభించి ఉంటుంది. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ కామెంట్స్ చేసిన సంగతి తెలిసిందే. ఆ వ్యాఖ్యలకు ప్రధాని మోదీ కౌంటర్ ఇచ్చారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం । మార్చి । 19 । 2024


# ప్రకాష్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లుదాం




- **ఆయన ఆత్మకు శాంతి చేకూరుదాం.!**
- **సెక్రడ్ సంస్థ డ్కెరెక్టర్ సి. సి. తిప్పన్న, సంస్థ సిబ్బంది, అనుబంధ సంఘాల సమాఖ్య నాయకులు**
- **జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘాల జేఏసీ నాయకులు, కార్యవర్గ సభ్యులు**

**పత్తికొండ, మార్చి 18 (పీపుల్స్ మోటివేషన్) :**

సోమవారం కర్నూలు జిల్లా పత్తికొండలో "వికలాంగుల సంక్షేమ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ" (జేఏసీ) అధ్యక్షులు బి సి నాగరాజు పత్రికా ముఖంగా మాట్లాడుతూ నిన్న 17వ తేదీన తుగ్గిలి లోని "సెక్రెడ్ సంస్థ ఫీల్డ్ ఆఫీసు" కార్యాలయం లో "ఆదర్శ ప్రాంతీయ వికలాంగుల సమన్వయ కమిటీ" అధ్యక్షుడు స్వర్గీయ ఎ.వి. ప్రకాష్ ఆత్మకుశాంతి చేకూరాలని అశ్రు నివాళి, సంతాపసభ నిర్వహించడం జరిగిందని. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సెక్రెడ్ డైరెక్టర్ సి.సి తిప్పన్న , కర్నూలు జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘాల జెఎసి నాయకులు, జిల్లా అధ్యక్షులు బి.సి నాగరాజు, గౌరవ అధ్యక్షులు ఎల్లప్ప, కోశాధికారి ఈరన్న , ఆదర్శ ప్రాంతీయ వికలాంగుల సమన్వయ కమిటీ సభ్యులు దుగ్గెప్ప, తిరుపతయ్య, వెన్నెల మహిళా వికలాంగుల సమాఖ్య అధ్యక్షురాలు మస్తానమ్మ, మండల వికలాంగుల సమాఖ్యల నాయకులు రాజేంద్ర, శ్రీరాములు, వీరాంజనేయులు, రంగస్వామి, గాదెలింగ, వెంకటేష్ తదితరులు హాజరై ప్రకాష్ చిత్రపటానికి పూలమాలలువేసి, నివాళులర్పించడం జరిగిందని. అనంతర కార్యక్రమంలో హాజరైన సమాఖ్యల నాయకులు, సెక్రెడ్ సిబ్బంది, జేఏసీ నాయకులు మాట్లాడుతూ శ్రీ ప్రకాష్ చేసిన సేవలను కొనియాడుతూ, వికలాంగుల కోసం వారు పాటుపడ్డ విధంగానే జిల్లాలోని వికలాంగులందరిని కలుపుకొని వారి సాధికారత కోసం కృషి చేస్తామని పేర్కొన్నారని. అనంతరం ప్రకాష్ సతీమణి ఉరుకుందమ్మకి డోన్ ఏరియాలోని వెల్దుర్తి, క్రిష్ణగిరి, డోన్ ప్యాపిలి మండలాల సమాఖ్యల లీడర్లు మరియు సెక్రెడ్ సిబ్బంది కలిసి చిరు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెడ్ కో-ఆర్డినేటర్లు శివశంకర్, బాలరాజు, రామాంజనేయులు ఆర్థోటెక్నీషియన్ ఆదిశేషయ్య, ఫిజియోథెరపిస్ట్ మారుతి ప్రసాద్, ఆర్డిడబ్ల్యులు వాసుదేవుడు, వీరేషమ్మ, ప్రసన్నరాణి, హనుమంతప్ప, విశ్వనాథ్, రాజన్న, వీరాంజనేయులు, వీరశేఖర్, రాజు, రమేష్, శివప్ప,రాఘవేంద్ర, రామాంజి, హనుమంతు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు




- **ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మార్వో**
- **తహసీల్దార్ మురళీమోహన్**

**నంద్యాల/రుద్రవరం, మార్చి 18 (పీపుల్స్ మోటివేషన్):**

ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ మురళీమోహన్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 2, 3 సచివాలయాలను తనిఖీ చేసి రోగులకు సరైన సమయంలో వైద్యం అందించాలని మరియు సచివాలయ లో విధులు నిర్వహించే సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని చెబుతూ పలు రికార్డులను ఆయన తనిఖీ చేశామన్నారు. మండల పరిధిలోని గ్రామాలలో ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించే విధంగా ప్రజాప్రతినిధుల విగ్రహాలు, బ్యానర్లు, కటౌట్లు, జెండాలు ఉండరాదు అన్నారు. ఈయన వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి శివ మోహన్, వైద్య సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీ లు అరవింద్ నాయక్, మౌనిక, వీఆర్వో కాంత్, వెల్ఫేర్ అసిస్టెంట్ కాసిం, తదితర సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# 10వ తరగతి పరీక్షల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- **విద్యార్థులకు పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి**
- **పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి**
- **వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్**

**వనపర్తి, మార్చి 18 (పీపుల్స్ మోటివేషన్):-**

వనపర్తి జిల్లాలో సోమవారం నుండి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూచించారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్షల నిర్వహణ తీరును. పరీక్ష కేంద్రాల్లోని విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష జరుగుతున్న తీరుపై అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.మొత్తం ఎంతమంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఎంతమంది పరీక్షలకు గైర్హాజరయ్యారు అని వనపర్తి జిల్లా ప్రభుత్వ బాలికల ఉన్నంత పాఠశాల పదవ తరగతి ఎగ్జామ్ చీఫ్ సూపర్డెంట్ ఉమాదేవి ని అడిగి తెలుసుకున్నారు చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. వనపర్తి జిల్లా బాలికల ఉన్నంత పాఠశాల పదో తరగతి ఎగ్జామ్ చీఫ్ సూపర్డెంట్ ఉమాదేవి. వనపర్తి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మధుసూదన్.తదితరులు ఉన్నారు.



## ప్రారంభమైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు



**రుద్రవరం/నంద్యాల, మార్చి 18 (పీపుల్స్ మోటివేషన్):-**

మండల కేంద్రంలో మొదటిరోజు 10 వ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 512 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా 272 మంది విద్యార్థులకు రుద్రవరం వాసవి కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ పాఠశాల నందు 240 మంది విద్యార్థులకు నర్సాపురం గ్రామంలో గల సెయింట్ థామస్ మార్తోమా హై స్కూల్ నందు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చల్లటి మంచినీరు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నట్టు ఎస్సై నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట భద్రత ఏర్పాటుచేశారు.

## 21న హెూరా హెూరీగా బండలాగులు పోటీలు



**నందికొట్కూరు, మార్చి 18 (పీపుల్స్ మోటివేషన్):**

కొణిదెల గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి తిరుణాల సందర్భం గా గురువారం పాల బండ బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు రైతు సంఘం కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి వరుసగా రూ.40000/-, రూ.30000/-, రూ. 20000/-, రూ.10000/- చొప్పున బహుమతులు ప్రధానం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచ బ్రహ్మానందరెడ్డి, ఆంధ్రప్రదేశ్ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యుడు తోగురు ఆర్థర్ పాల్గొంటారని వారు తెలియజేశారు.

1)మొదటి బహుమతి 40 వేల రూపాయలు దాత శివయ్య తండ్రి లక్ష్మయ్య ఆచారి నందికొట్కూరు పి మార్ట్.


2)రెండవ బహుమతి దాత 30 వేల రూపాయలు దండు ఎల్లన్న కుమారుడు దండు నరసింహుడు. 3)మూడవ బహుమతి దాత ?20,000 వేల రూపాయలు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం కొణిదెల గ్రామం.

4)నాలుగో బహుమతి దాత పదివేల రూపాయలు తత్తూరు సుంకన్న.

5)ఐదవ బహుమతి దాత కాసిం సాహెబ్ కుమారుడు హమావలి మాబు సాహెబ్.

6)ఆరవ బహుమతి దాత ఐదువేల రూపాయలు ఓంకారం దేవస్థానం కాశిరెడ్డి నాయనా. ఇలా పలువురు ధాతలు అందజేశారు. ఈ ఫోటీలలో పాల్గొనడానికి ఎంట్రీ ఫీజు 500/- రూపాయలు. బండదాత దండు ఎల్లన్న కుమారుడు దండు నరసింహుడు. ఈ పోటీలలో తుది నిర్ణయం గ్రామ పెద్దలదే.

## ఎన్నికల నియమావళికి విరుద్ధంగా రోడ్డు నిర్మాణం పనులు



**నంద్యాల/రుద్రవరం, మార్చి 18 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎన్నికల నియమావళికి విరుద్ధంగా సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారని పెద్ద కంబలూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు ఎర్రం ప్రతాపరెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పెద్ద కంబలూరు గ్రామపంచాయతీ పరిధిలోని గోనం పల్లె గ్రామంలో గడపగడపకు నిధులతో ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత వైసిపి నాయకులు సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారని ఆయన ఆరోపించారు. కేవలం ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకర్షించడానికి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారని ఆయన ఆరోపించారు. ఎన్నికల నియమాలకు విరుద్ధంగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

**ఎన్నికల కోడ్ రాకముందే పనులు చేపట్టాం... పంచాయతీ రాజ్ ఏఈ వెంకటరాముడు.**

ఎన్నికల కోడ్ రాకముందే పెద్ద కంబులూరు పంచాయతీలోని గొనంపల్లి గ్రామంలో మెటీరియల్ తోలించి పారమేషన్ పనులు చేయించి రోడ్డు పనులు ప్రారంభించామని పంచాయతీరాజ్ ఏఈ వెంకటరాముడు తెలిపారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరిన మంద అక్కమ్మ



**పెబ్బేరు, మార్చి 18 (పీపుల్స్ మోటివేషన్ న్యూస్):**

వనపర్తి జిల్లా కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం పెబ్బేర్ మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ బిఆర్ఎస్, పార్టీలో ఉన్న,మంద అక్కమ్మ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి సమక్షం లో కాంగ్రెస్ పార్టీ కండువాతో సత్కరించి ఆహ్వానించారు. ఆమె మాట్లాడుతూ, పార్టీలో నా వంతు సేవ చేస్తానన్నారు. ఈ కార్యక్రమం పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ నాయకులు, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ నాయకులుఅక్కి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గంధం రాజు, గంధం రంజిత్, కొంతం దయాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, వల్లపురెడ్డి భాను ప్రకాష్ రెడ్డి, గౌనీ యుగంధర్ రెడ్డి, గంధం సునీల్, వినయ్, బొజ్జలమ్మ, ఎద్దుల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఫీర్ ఏక్ బార్ మోడీ సర్కార్




**నర్సంపేట, మార్చి 18 (పీపుల్స్ మోటివేషన్):-**

రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో నర్సంపేట నియోజకవర్గం నుండి అత్యధిక ఓట్ మెజారిటీ వచ్చే విదంగా యువత అందరూ నడుం బిగించాలని.మరోసారి మోడీ ప్రభుత్వం రావాలని యువ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్ అన్నారు మరోసారి మోడీ ప్రభుత్వం( ఫీర్ ఏక్ బార్ మోడీ సర్కార్) అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్ళాలి ప్రధానమంత్రి పథకం కింద అర్హులైన లబ్ధిదారులను కలిసి ఓటును అభ్యర్థించాలని రాబోవు పార్లమెంటు ఎలక్షన్లో 400కు పైగా ఎంపీ సీట్లు గెలావాలని ప్రతి యువమోర్చా కార్యకర్త కష్టపడి పనిచేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో నర్సంపేట యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ ,నర్సంపేట రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు కూరపాటి సాయి, నర్సంపేట యువమోర్చా ప్రధాన కార్యదర్శి ఠాకూర్ విజయ్ సింగ్, సామల ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు కోమండ్ల సప్తగిరి, యువ మోర్చా నాయకులు మండ కార్తీక్ రాజ్, చిలువేరు అన్వేష్, భవాని శంకర్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే



**శ్రీరంగాపూర్/వనపర్తి, మార్చి 18 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన బొడ్రాతి గట్టయ్య నాయుడు గత కొన్ని రోజులుగా అనారోగ్యంగా బాధపడుతూ ఈరోజు శ్రీరంగాపురం గ్రామంలో తుది శ్వాస విడిచారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఇట్టి విషయాన్ని వనపర్తి శాసనసభ సభ్యులు మెగా రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వారి కుటుంబానికి 5000/- రూపాయలను ఆర్థిక సాయం చేయవలసిందిగా కోరడంతో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగోటం దాసు నాయుడు, నవీద్, రాఘవేందర్, బోల్లేదుల రాజు పాల్గొనడం జరిగింది.

# అంగరంగ వైభవంగా శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు









- **ప్రాచీన కాలం నుంచి ప్రసిద్ధిగాంచిన శ్రీ రంగనాయక స్వామి ఆలయం**
- **భక్తులు చూడడానికి చూడముచ్చటగా ఆకర్షించే అపురూప ఆలయ శిల్పాలు**
- **రంగనాథస్వామి దేవాలయం మూడు వైపుల నీరుతో ద్వీపకల్పంగా మార్చబడింది**

**వనపర్తి బ్యూరో, మార్చి 18 (పీపుల్స్ మోటివేషన్):-**

వనపర్తి జిల్లా కేంద్రం నుంచి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీ రంగనాథ స్వామి ఆలయం పెబ్బేరు మండల కేంద్రంలో నుంచి 11 కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీరంగాపురం మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి.భక్తులు చూడడానికి కనుల పండుగగా ప్రారంభం కానున్నాయి.తెలంగాణ రాష్ట్రంలోని పేరుగాంచిన శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 17 నుంచి ప్రారంభం అయ్యాయి శ్రీరంగాపూర్ లోని ఆలయంలో ప్రతి ఏటా పాల్గొన్న శుద్ధ పౌర్ణమి నుంచి ఈ నెల 17 నుంచి 26వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి.ఉత్సవాలకు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు ఆలయ విశిష్టత శ్రీరంగాపురం రంగసముద్రంలో రంగనాథస్వామి దేవాలయం దీపకల్పంగా ఉంది.ఈ దేవాలయం గరుడాద్రి పై నిర్మించడంతో స్వామి వారిని శ్రీ గరుడాద్రి రామునిగా పిలుస్తారు.ఆలయ శాసనం ముందుగా ఈ గుడిని అష్టభాషి,బహిరి బిరుదాంకితుడు.
రామచంద్రోదయం శృంగార మంజీరాలను రచించిన కవి పండితుడు సంస్థాన దీషుడు గోపాలరాయ భూపాలుడు శ్రీరంగపురం ఆలయ నిర్మాణానికి కారకుడైన 1662 శ్రీరంగపట్నంలో రంగనాయకుని దేవాలయం చూసి అటువంటి గుడిని తమ సంస్థానంలో కట్టించాలనుకున్నాడు.పూర్వము పాలమూరు జిల్లాలోని సంస్థానాలలో వనపర్తి సంస్థానం ఒకటి.ఈ సంస్థానము 450 చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉండేది.1901లో సంస్థాన రెవెన్యూ ప్రకారం 1.5 లక్షల రూపాయలు ఉండేవి.అందులో నుంచి 76 వేల ఎనిమిది వందల ఎనభై మూడు రూపాయలను నిజాముకు చెల్లించే కప్పంగా ఉండేది.వనపర్తి సంస్థానానికి మొదటి పేరు సూగూరు సంస్థానం. తొలి రాజధానిగా సూగూరు ఉండేది.ఈ సంస్థానం పరిపాలకుడు మొదటి రామకృష్ణారావు సూగూరు నుంచి రాజధానిని వనపర్తికి మార్చడం వల్ల సంస్థానం పేరు మారిపోయింది.అప్పటినుంచి అది వనపర్తి సంస్థానంగా మారింది.ఈ సంస్థానా దిశలో మూలపురుషుడు వీర కృష్ణ భూపతి వీర కృష్ణారెడ్డిగా పిలవబడే ఈ రాజు తొలి నివాసం కర్నూలు జిల్లా నంద్యాల తాలూకా జనుంపల్లి విజయనగర రాజుల కాలంలో రాయలసీమ ప్రాంతం నుంచి వచ్చారు.ఈ వీర కృష్ణారెడ్డి జనుంపల్లి నుంచి పానుగల్ పరిసరాలలోని పాతపల్లి గ్రామానికి వలస వచ్చి ఇప్పుడు చుట్టూ 6 గ్రామాలను స్వాధీన పరుచుకుని సూగూరు దేశాధిపతిగా పేరుపొందాడు.ఈ సంస్థానం దేశులా ఇంటిపేరు జనపల్లి.వీర కృష్ణారెడ్డికి నాలుగో తరం వారసుడు.వేముడి వెంకటరెడ్డి గొప్ప వీరుడని చెబుతారు. వెంకటరెడ్డి కుమారుడు గోపాల్ రావు ఈయనకు అష్టభాష బహిరి అనే బిరుదు పొందాడు.గోపాల్ రావు రంగనాథ ఆలయంలో నిత్యోత్సవాలు, కైకార్యాలు చేయించేవారు.మొదటి రామకృష్ణ రావు దత్తపుత్రుడు రాజా రామేశ్వరరావు భార్య రాణి శంకరమ్మ ఆలయాన్ని నిర్మింప చేసింది. అనేక రకాల దేవతలను ప్రతిష్టింప చేసింది.దేవాలయ గోపురం నిర్మింప చేసింది.ఆ తర్వాత వనపర్తి సంస్థానాన్ని 1920 వరకు పాలించిన రెండవ రాజ రామేశ్వరరావు ఆలయాన్ని విస్తరింప చేశారు.వైష్ణవ అల్వార్లలకు గరుడలు రామానుజాలయం భాష గురుడాలు మానవాళి మహనీయుని గుడి నిర్మాణాలు చేయించాడు.ఇతని కుమారుడు కృష్ణదేవరాయల పేరిట రంగసముద్రం నడుమ రాతి గట్టుపై కృష్ణ విలాస్ అనే విశ్రాంతి భవనాన్ని నిర్మింప చేశారు.అప్పట్లో బ్రిటిష్ రెసిడెన్సి వనపర్తి సంస్థానానికి వచ్చినప్పుడు ఇందులోనే విడిది చేయించే వారట.మూడవ రాజ రామేశ్వరరావు కృష్ణదేవరాయల కుమారుడు ఇతని దత్తపుత్రుడు కృష్ణదేవరాయ ఆలయాన్ని అభివృద్ధి చేశాడు.దేవాలయంలోకి ప్రవేశించే గోప్రా ద్వారానికి కుడుపక్కన గోడమీద ఆలయానికి సంబంధించిన శాసనం ఉంది.ఈ శాసనం మీద మొదట తిరునామానికి కుడివైపు చక్రం సూర్యుడు,ఎడమవైపు శంఖం చంద్రుడు ఉన్నారు.స్వస్తి శ్రీ రంగనాథ అని మొదలవుతుంది.శాసనం శాలివాహన శక సంవత్సరం 1804 చిత్రభాను నామ మార్గశిర మాసంలో అంటే క్రీస్తు శకం 1882 డిసెంబర్లో చేయబడింది.ఈ శాసనాన్ని ప్రత్యేగ్రా దుర్షపురా కృష్ణ కవి రచించాడు.శ్రీరంగపురం రంగనాథ ఆలయం రంగసముద్రంలో అనే చెరువులో ఉంది.వర్షాకాలంలో పడవల మీద గుడికి వెళుతుండేవారు.ఇప్పటికే ఈ గుడి మూడు వైపుల నీరుతో ద్వీపకల్పంగా మార్చబడింది. గుడికి ప్రవేశద్వారం మీద పంచతల గోపురం నిర్మించబడింది.అదేవిధంగా 17న విశ్వకేషన పూజ,పుణ్యామాచనం మృతంగా హోరం, అంకురార్పణ 18 న ధ్వజరోహణం దేవత ఆహ్వానం బెరిపూజ 19న మూల తంత్ర పవనం సూర్య ప్రభ వాహన సేవ 20న చంద్రప్రభ వాహన సేవ 21న హనుమద్వాహన మండోత్సవం 22న మోహిని అలంకరణ గరుడ వాహన సేవ శ్రీవారి కళ్యాణం 23న రథాంగా హెూమం గజ వాహన సేవ 24న రథోత్సవం 25న పారు వేట అశ్వ వాహనసేవ 26న పూర్ణహుత్తి,అవబృతం,ధ్వజ అవరోహణం,తీర్థప్రసాద,వితరణ వివిధ కార్యక్రమాలు జరుగుతాయి.

## ఎస్సైని సన్మానించిన ఆటో డ్రైవర్లు

**శ్రీరంగాపూర్ /వనపర్తి, మార్చి 18 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ ఎస్సై నీ శాలువా తో సన్మానించిన ఆటో డ్రైవర్లు శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పడిన శ్రీరంగనాయక ఆటో ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా బోల్లెదుల రాజు, ఉపాధ్యక్షులుగా బోయ వెంకటయ్య, సెక్రెటరీగా గుంటి బాబు, జాయింట్ సెక్రెటరీ శివశంకర్, కోశాధికారి వసంతపురం స్వామి, కార్యవర్గ సభ్యులు పి.బాలకృష్ణ, బి.సుమన్, సి.భాస్కర్.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం | మార్చి | 19 | 2024



# మూడోసారి గెలుపు బీజేపీదే








- తెలంగాణ వికాసం కోసం బీజేపీకి ఓటేయండి
- తాను మహిళా శక్తిని నమ్ముకున్నాను
- రోజురోజుకు పెరుగుతున్న బీజేపీ బలం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ అవినీతి పార్టీలే
- లిక్కర్ కేసుతో ఢిల్లీకి చేరిన అవినీతి డబ్బు
- కవిత కేసుపై జగిత్యాల సభలో ప్రధాని మోడీ ప్రస్తావన

జగిత్యాల,మార్చి18(పీపుల్స్ మోటివేషన్) :

రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను ఓడించి తెలంగాణ వికాసం కోసం బీజేపీకి ఓటు వేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని జగిత్యాలలో జరిగిన విజయసంకల్ప సభలో మోదీ మాట్లాడారు. తెలంగాణలో బీజేపీకి రోజురోజుకి ఆదరణ పెరుగుతోందన్నారు. మే13న తెలంగాణ ప్రజలు చరిత్ర సృష్టిస్తారని.. వికాసం కోసం బీజేపీకి ఓటు వేయాలన్నారు. జూన్4న వచ్చే ఫలితాల్లో ఎన్డీయే 400 సీట్లు గెలవాలని ఆకాంక్షించారు. తనకు మద్దతుగా నిలవాలంటే తెలంగాణలో కూడా సీట్లు గెలవాల్సి ఉందని అన్నారు. ప్రజలంతా తనకు మద్దతు కోసం బిజెపిని గెలిపించాలన్నారు. కరీంనగర్ నుంచి బండి సంజయ్‌ను, నిజామాబాద్ నుంచి ధర్మపురి అర్వింద్‌ను, పెద్దపల్లి నుంచి గోమాస శ్రీనివాస్‌లను గెలిపించాలని ప్రధాని పిలుపునిచ్చారు. వారిని ప్రజలకు పరిచయం చేశారు. విపక్షాల ఇండియా కూటమిలో ఐక్యత లేదన్నారు. కూటమిలో పార్టీలన్ని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారన్నారు. ముంబయిలో జరిగిన రాహుల్ గాంధీ న్యాయ జోడో యాత్రను ప్రస్తావిస్తూ.. విపక్షాల అనైక్యత ఆసభలో కనిపించిందని అన్నారు. రాహుల్‌గాంధీ శక్తిపై తమ పోరాటం అన్నారని.. శక్తి ఆశీర్వాదం ఎవరికి ఉందో జూన్ 4న తేలిపోతుందన్నారు. శక్తిని నాశనం చేయాలని విపక్ష కూటమి భావిస్తోందన్నారు. తెలంగాణ కలలను కాంగ్రెస్ నాశనం చేసిందన్నారు. కవిత అరెస్ట్‌పై మోదీ మొదటిసారి స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని, అలాగే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు. ప్రధాని తన ప్రసంగంలో మహిళలపై ప్రసంశలు కురిపించారు. ఉమెన్ పవర్ చాలా శక్తివంతమైనదన్నారు. మహిళలంతా తమ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలన్నారు. మహిళా శక్తిని కాంగ్రెస్ ప్రభుత్వం హేళన చేస్తోందని. మహిళలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి గౌరవం లేదని విమర్శించారు. తెలంగాణను బీఆర్ఎస్ ఏటీఎంలా వాడుకుందని ప్రధాని మోదీ విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే పని చేస్తోందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతి ప్రభుత్వాలేనని విమర్శించారు. బీఆర్ఎస్ అవినీతిపై కాంగ్రెస్ విచారణ చేయించడం లేదన్నారు. బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ కవర్ చేయాలని చూస్తోందని, తాము మాత్రం అవినీతి పరులను వదిలిపెట్టేది లేదని మోదీ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పని తనను తిట్టడమేనని ప్రధాని మోదీ విమర్శించారు. రోజంతా మోదీని తిట్టడానికి వాళ్ల సమయం కేటాయిస్తున్నారన్నారు. తెలంగాణ అభివృద్ధికి మోదీ గ్యారంటీ ఉందన్నారు. కుటుంబ పార్టీలను ప్రజలు దూరంగా పెట్టాలన్నారు. దేశాన్ని దోచుకోవడమే కుటుంబ పార్టీలు లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని మోదీ ఆరోపించారు. తెలంగాణలో బిజెపికి మద్దతు పెరుగుతోందని కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు తగ్గుతుందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు రాబోతున్నాయని, బిజెపికి 400పైగా సీట్లు రావడం ఖాయమని, బిజెపికి ఓటు వేయాలని తెలుగులో ప్రధాని మోడీ చెప్పారు. తెలంగాణలో బిజెపిని ఎంతగా గెలిపిస్తారో అంతగా తాను బలోపేతం అవుతానని, తెలంగాణలో బిజెపికి అధికారమిస్తే మరింతగా అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. పసుపు రైతుల కోసం పసుపు బోర్డు తీసుకొచ్చామని, తెలంగాణలో లక్ష కోట్ల విలువైన ధాన్యం కొన్నామని పేర్కొన్నారు. గత మూడు రోజుల్లో తాను తెలంగాణకు రావడం ఇది రెండోసారి అని, తెలంగాణ కోసం రూ. వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని, తెలంగాణలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఇటీవల శ్రీకారం చుట్టామన్నారు. తెలంగాణ నలుమూలల నుంచి బిజెపికి మద్దతు పెరుగుతోందన్నారు. మాల్కాజ్‌గిరిలో బిజెపి ర్యాలీలో ప్రజలు భారీగా పాల్గొని మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. శక్తి రూపంలో మహిళలు తనని ఆశీర్వదించేందుకు వచ్చారని, ఇది తన భాగ్యమని, శక్తిస్వరూపులైన ప్రతి మాత, సోదరి, కుమార్తెల కోసం పూజారిగా ఉన్నానని, శక్తిస్వరూపులైన మహిళల రక్షణ కోసం తాను ప్రాణాలు అర్పించేందుకు సిద్ధంగా ఉన్నానని మోడీ స్పష్టం చేశారు. తాను భారతమాత పూజారిని అని పేర్కొన్నారు.ఆంగ్లేయులు, రజాకార్లతో పోరాడిన నేల ఇది అని ప్రశంసించారు. కాంగ్రెస్ తెలంగాణ ఆశలను నాశనం చేసిందని, తెలంగాణ ప్రజలను బిఆర్ఎస్ దోచుకొని ద్రోహం చేసిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ తెలంగాణను తమ ఎటిఎంలాగా మార్చుకుందని, తెలంగాణ డబ్బు ఇప్పుడు ఢిల్లీ చేరుతోందని దుయ్యబట్టారు. ఒక దోపిడీదారు? మరో దోపిడీదారుపై పోరాటం చేయలేదని ప్రజలకు తెలుసునన్నారు. బిఆర్ఎస్ దోపిడీపై కాంగ్రెస్ మౌనం వహిస్తోందని దుయ్యబట్టారు. కాళేశ్వరం దోపిడీని కాంగ్రెస్ ప్రశ్నించడం మానేసి, బిఆర్ఎస్‌ను కాంగ్రెస్ కాపాడుతోందని మోడీ ధ్వజమెత్తారు. తెలంగాణను దోచుకున్న వారిని తాము విడిచిపెట్టేది లేదు అని, కుటుంబ పార్టీలు దేశాన్ని దోచుకునేందుకు రాజకీయాలు చేస్తున్నాయని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఏ దోపిడీని పరిశీలించినా దాని వెనుక కుటుంబ పార్టీలే ఉన్నాయని, 2 జి స్పెక్ట్రమ్ కేసులో డిఎంకె పేరు బయటకు వచ్చిందని, అది కుటుంబ పార్టీ అని, నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ పేరు బయటకు వచ్చిందని, అది కుటుంబ పార్టీ అని, ఇప్పుడు ఆ జాబితాలో కుటుంబ పార్టీ బిఆర్ఎస్ చేరిందని ధ్వజమెత్తారు. కుటుంబ పార్టీ అయిన బిఆర్ఎస్ కాళేశ్వరంలో అవినీతి చేసిందని, ఢిల్లీ మద్యం విషయంలోనూ బిఆర్ఎస్ అవినీతికి పాల్పడిందని ఆయన చురకలంటించారు. పదేళ్ల పాలనలో తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో బీఆర్ఎస్ ఆడుకుందని ప్రధాని మోదీ మండిపడ్డారు. తొలుత తెలుగులో ప్రసంగం ప్రారంభించిన మోదీ బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజల్లో ఉత్సాహం నింపారు. ఈ సభకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, సీనియర్ నేతలు బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, ఇతర కీలక నేతలు హాజరయ్యారు. రాష్ట్రంలో బీజేపీకి మద్దతు పెరిగిందన్న మోదీ.. మే 13న తెలంగాణ ప్రజలు కొత్త చరిత్ర సృష్టించబోతున్నారని అన్నారు. 'దేశంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయం. భారత్ అభివృద్ధి చెందితేనే తెలంగాణలోనూ అభివృద్ధి జరుగుతుంది. బీఆర్ఎస్ పై ప్రజలకు ఉన్న ఆగ్రహం గత అసెంబ్లీ ఎన్నికల్లో బయటపడింది. తెలంగాణ అభివృద్ధికి రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. మాకు అధికారం కంటే ప్రజా సంక్షేమమే ముఖ్యం.' అని మోదీ పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బీఆర్ఎస్ పని అయిపోతుందని మోదీ అన్నారు.

## నగదుతో వెళితే రుజువులు ఉండాల్సిందే

- 50వేలకు మించితే ఆధారాలు చూపాల్సిందే
- రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచన

హైదరాబాద్, మార్చి18(పీపుల్స్ మోటివేషన్) :

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రూ.50 వేలకు మించి నగదును వెంట తీసుకెళ్లకూడదని తెలంగాణ సీఈవో వికాస్ రాజ్ రాష్ట్ర ప్రజలకు సూచించారు. ఒకవేళ అంతకుమించి నగదు వాళ్లు తీసుకెళ్తున్నట్లయితే అందుకు సంబంధించిన డాక్యుమెంట్స్, ఇతర పత్రాలు వెంట తీసుకెళ్లాలని చెప్పారు. ఫిర్యాదుల కోసం సీ విజిల్ యాప్ ఉంది. నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్ లో వెబ్ ద్వారా, కాల్ సెంటర్ 1950కి కాల్ చేసి ఫిర్యా చేయవచ్చునని తెలిపారు. జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాలో కంయిట్రోల్ సెంటర్లు ఏర్పాటు చేశారు. ఎన్నికల సంఘం మినహాయింపులతో ఇంటి నుంచి ఓటు వేయనున్న వారు ఏప్రిల్ 22 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటి వద్ద ఓటింగ్ పక్రియ అభ్యర్థుల నామినేషన్ ఉపసంహరణ తరువాత మూడు, నాలుగు రోజులకు మొదలుపెడతామని తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ తెలిపారు. రాష్ట్ర సీఈవో వికాస్ రాజ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలు వెల్లడించారు. అత్యవసర సర్వీసులు అనే విభాగాలకు చెందిన ఉద్యోగులు ఈసీ నిర్ణయించి నట్లుగా పోస్టల్ ఓటింగ్ అవకాశం కల్పించారు. పోస్టల్ బ్యాలెట్ ప్రింటింగ్ రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్వో) వద్ద ఉంటుంది. ఈవీఎం బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ గతంలో తరహాలోనే చంచల్ గూడలో చేస్తారు. గతేడాది అసెంబ్లీ ఎన్నికల్లో 2.09 లక్షల మంది పోస్టల్, హోమ్ ఓటింగ్ జరిగిందని వికాస్ రాజ్ తెలిపారు. రిటర్నింగ్ ఆఫీసర్, డీవో, పోలీస్ అధికారులకు ట్రైనింగ్ ఇచ్చారు. ఈఆర్వో, ఏఈఆర్వో, ఈవీఎం మోడల్ ఆఫీసర్లకు సాఫ్ట్ వేర్ వాళ్లతో ట్రైనింగ్ ఇప్పించామని తెలిపారు. ఎన్నికలకు అవసరమైన ఈవీఎంలు తమ వద్ద సిద్ధంగా ఉన్నాయని.. 57000 బీయూలు, 44,500 కంట్రోల్ యూనిట్, 48 వేల వీవీ ప్యాట్ మేషీన్ల అవసరం కాగా, తమ వద్ద అన్ని ఉన్నట్లు వికాస్ రాజ్ స్పష్టం చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ కు ఉప ఎన్నిక ఉందని, దానికి కావాల్సిన బీయూలు, వీవీప్యాట్, సీయూలు 500 చొప్పున సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## గొర్రెల మందలో ఒకడిని కాలేను

- పొగుడుతూనే బెదరిస్తున్న రేవంత్
- బిఎస్పీని వీడి బిఆర్ఎస్‌లో చేరిన ఆర్ఎస్పీ

హైదరాబాద్, మార్చి18(పీపుల్స్ మోటివేషన్) :

గేట్లు తెరిస్తే వచ్చే గొర్రెల మందలో తాను ఒకరిని కాలేనని చెబుతూ సీఎం రేవంత్ రెడ్డికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఘాటు సమాధానం ఇచ్చారు. రేవంత్ రెడ్డి ఒక వైపు పొగుడుతూనే మరో వైపు బెదిరిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్పీ మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి తనను సుతిమెత్తగా పొగుడుతూనే అదేస్థాయిలో వార్నింగ్ ఇస్తున్నారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ పదవికి ఆహ్వానం పలికినట్లు, తాను ఆ పదవిని తిరస్కరించినట్లు చెబుతున్నారు. ఆ మాట వాస్తవమే. ప్రజాక్షేత్రంలోనే ఉండాలనుకున్నాను. కాబట్టి రేవంత్ ఆఫర్‌ను తిరస్కరించాను. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్‌లోకి వెళ్తే తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలంటూ మరోవైపు బెదిరిస్తున్నారు. తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ లేదా.. ఏ వేదిక మీద పని చేయాలి. ఎక్కడ పని చేయాలనే స్వేచ్ఛ తెలంగాణ ప్రజలకు లేదా.. అని ఆర్ఎస్పీ ప్రశ్నించారు. గేట్లు తెరిస్తే చాలా మంది పిరికిపందలు, స్వార్థపరులు, అసమర్థులు వస్తున్నారు. గొర్రెల మందలాగా వస్తున్నారు. ఆ గొర్రెల మందలో ప్రవీణ్ కుమార్ ఒకరు కాలేరు. ప్రవీణ్ నిజమైన, నిఖార్సుగా, నిజాయితీగా పని చేసే వ్యక్తి. ఆ గొర్రెల మందలో ప్రవీణ్ కుమార్ ఒకడు కాలేదని రేవంత్ రెడ్డి అక్కసుతో మాట్లాడుతున్నారని ఆర్ఎస్పీ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి బెదిరించడం మానుకోవాలని అన్నారు. ఎంత ప్యాకేజీ తీసుకున్నావు అని సోషల్ మీడియాలో అంటున్నారు. ప్యాకేజీలకు ఆశపడితే అధికార పార్టలోనే చేరేవాడిని. ఒక యజ్ఞం కోసం బీఆర్ఎస్‌లో చేరాను. తెలంగాణ అభివృద్ధి కోసం వచ్చాను. తన ఆస్తులను రక్షించుకోవడానికి భయంతో పారిపోయిన పిరికిపందను కాను. ఉద్యోగాన్ని వదులకోని రాజకీయ రంగంలోకి వచ్చాను. కేసీఆర్ ఇచ్చిన అవకాశంతో పదేండ్లలో పది లక్షల మంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దాను. పైసలు అవసరం లేదు.. ప్రజా సేవ కోసమే వచ్చాను. రేవంత్ రెడ్డి దయచేసి బెదిరించడం మానుకోవాలి. తన లోపల కూడా నడిగడ్డ గాలే ఉంది. వార్నింగ్‌లు ఇచ్చి హోదాను తగ్గించుకోకండి అని రేవంత్‌కు ఆర్ఎస్పీ సూచించారు.

## రాహుల్‌తో జోడో కాదు..తోడో యాత్ర

బిజెపి నేత శివరాజ్ సింగ్ చౌహాన్ విమర్శలు

భోపాల్, మార్చి18(పీపుల్స్ మోటివేషన్) :

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ సీనియర్ నేత, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భారత్ జోడో యాత్రలు కలిపేవి కాదని అవి విదదీసే యాత్రలు అని ఫైర్ అయ్యారు. ఈ యాత్రలు సాగిన ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం మూటగట్టుకుందని ఆరోపించారు. కాంగ్రెస్ తోడో, కాంగ్రెస్ ఛోడో యాత్రలుగా మారాయని స్టాం÷-రగ్ కామెంట్స్ చేశారు. యాత్ర సాగినప్పుడల్లా కాంగ్రెస్ ఓటమిని ఎదుర్కోవడమే కాకుండా సీనియర్ నాయకులనూ వదులుకుందని, చాలా మంది కాంగ్రెస్ ను వీడారని వివరించారు. అయోధ్యలో శ్రీరాముని ప్రాణప్రతిష్ఠ వేడుకకు హాజరయ్యేందుకు వచ్చిన ఆహ్వానాన్ని ఎందుకు తిరస్కరించారనే చెప్పాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్‌లో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు సంబంధించి మహిళలకు మద్దతుగా కాంగ్రెస్ ఎందుకు ప్రకటన చేయలేదని శివరాజ్ సింగ్ అన్నారు. రాహుల్ గాంధీ, ఆయన పార్టీ నేతలు ప్రధాని నరేంద్ర మోదీపై అభ్యంతరకర ప్రకటనలు ఇస్తున్నారని ఇది భారత సంస్కృతిలో లేదని చెప్పారు. కాంగ్రెస్‌లో నాయకత్వం లేనందున సీనియర్ నేతలు పార్టీని వీడుతున్నారని చెప్పారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో సోనియా గాంధీ ఎందుకు పోటీ చేయడం లేదని విమర్శించారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## తనిఖీల్లో 5లక్షల నగదు పట్టివేత

**కుమ్రంభీం ఆసిఫాబాద్, మార్చి18(పీపుల్స్ మోటివేషన్) :**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో మద్యం, నగదు సరఫరాపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. కాగా, సోమవారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండంలోని హుడికిలి చెక్ పోస్ట్ వద్ద సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న 5లక్షల రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సదరు వ్యక్తి డబ్బా గ్రామం నుంచి చంద్రాపూర్‌కు బొలేరో వాహనంలో నగదు తీసుకెళ్తుండగా పోలీసులు తనిఖీల్లో నగదు పట్టుబడింది. నగదుకు సంబంధించి ఎలాంటి పత్రాలు చూపకపోవడంతో డబ్బును స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ ధీకొండ రమేష్ తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ఎవరైనా నగదు, నగలు తదితర వస్తువులు తీసుకెళ్లేటప్పుడు తమ వెంట సరైన పత్రాలు ఉంచుకోవాలని సూచించారు.

## తెలంగాణను వదిలి వెళ్లడం బాధగానే ఉంది

- చెన్నైకి బయలుదేరుతూ తమిళిసై వ్యాఖ్యలు

**హైదరాబాద్, మార్చి18(పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణను వదిలి వెళ్లడం కొంత బాధగానే ఉన్నా..ప్రజాసేవ కోసం వెళ్లక తప్పడం లేదని గవర్నర్ పదవికి రాజీనామా చేసిన తమిళిసై సౌందర్ రాజన్ వెల్లడించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి చెన్నైకి వెళ్తున్న సమయంలో తన రాజీనామాపై తమిళిసై స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రజా సేవ కోసం తిరిగి వెళ్తున్నానని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలందరికీ ధన్యవాదాలు. తాను ఎప్పటికీ తెలంగాణ సోదరినే. తనపై చూపిన ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు అని తమిళిపై పేర్కొన్నారు. తమిళనాడులోని చెన్నై సెంట్రల్ లేదా తూత్తుకుడి ఎంపీ స్థానం నుంచి తమిళిసై పోటీ చేసే అవకాశం ఉంది. లేదంటే పుదుచ్చేరి ఎంపీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఆమె ఎక్కడ్నుంచి పోటీ చేస్తారనే అంశానికి త్వరలోనే తెరపడనుంది. 2019 సెప్టెంబర్ 8న తెలంగాణ గవర్నర్‌గా తమిళిసై నియమితులయ్యారు. ఆ తర్వాత పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా అదనపు బాధ్యతలు చేపట్టారు. కాగా, తమిళిసై సౌందర రాజన్ 20 ఏళ్లకు పైగా రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. బీజేపీలో ఆమె క్రియాశీలకంగా పనిచేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో దక్షిణ చెన్నై పార్లమెంట్ స్థానం నుంచి ఆమె పోటీ చేసి ఓడిపోయారు. 2006లో రాధాపురం నియోజకవర్గంలో 2011లో వెలచ్చేరి, 2016లో విరుగంపాక్కం నియోజకవర్గంలో పోటీ చేశారు. కానీ గెలవలేదు.

## వరంగల్ వాసి అనిల్ బోయినపల్లికి అరుదైన గౌరవం

**2024 స్మాల్ బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపిక**

**వరంగల్, మార్చి18(పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణకు చెందిన వరంగల్‌వాసికి అమెరికాలో ప్రతిష్ఠాత్మక అవార్డు లభించింది. యూఎస్‌లోని వర్జీనియాలో ఉంటున్న బోయినపల్లి అనిల్ ఇండియన్ అమెరికన్ విభాగంలో 2024 స్మాల్ బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యారు. యూఎస్ స్మాల్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎస్‌బీఏ) నేషనల్ స్మాల్ బిజినెస్ వీక్ (ఎన్ఎస్‌బీడబ్ల్యూ) అవార్డు-2024 గ్రహీతలను ఇటీవల ప్రకటించింది. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి పాటుపడిన ప్రముఖ వ్యాపారవేత్తలకు ఈ స్మాల్ బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్ అవార్డును ఇస్తారు. ఇందులో భాగంగా 'స్కై సొల్యూషన్స్' సంస్థ సహ వ్యవస్థాపకుడు, సీఈవోగా ఉన్న అనిల్ వర్జీనియా రాష్ట్రం నుంచి ఈ అవార్డు గెలుచుకున్నారు. వర్జీనియాకు చెందిన హెర్న్‌డాన్ కంపెనీతో కలిసి 2008లో స్కై సొల్యూషన్స్ సంస్థను ఆయన ఏర్పాటుచేశారు. ఇది వ్యాపార సంబంధమైన అంశాల్లో సాంకేతిక పరిష్కారాలను అందిస్తోంది. వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీ నుంచి అనిల్ కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. అనిల్ కొంతకాలం సీఎన్ఎస్ఐ సంస్థలో ఆర్కిటెక్ట్‌గా హెల్త్‌కేర్ పరిశ్రమలో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ విధులు నిర్వర్తించారు. ఫెన్నీ మే, హారిస్ కార్పొరేషన్‌లో కూడా ఆయన పనిచేశారు. ఎన్ఎస్‌బీడబ్ల్యూ అవార్డుల ప్రదానోత్సవం ఏప్రిల్ 28, 29 తేదీల్లో వాషింగ్టన్ డీసీలోని వాల్డోర్ఫ్ ఆస్టోరియా హోటల్‌లో జరగనుంది. ఎస్‌బీఏ అడ్మినిస్ట్రేటర్, అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ క్యాబినెట్‌లో సభ్యురైన ఇసాబెల్ కాసిల్లాస్ గుల్మాన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అవార్డులను అందించనున్నారు. తనకు దక్కిన ఈ అవార్డుకు సంబంధించి అనిల్ స్పందిస్తూ భారత్‌లోని ఓ మారుమూల గ్రామం నుంచి వచ్చిన తనకు ఈ అవార్డు లభించడం ఆనందంగా ఉందన్నారు. అమెరికా వంటి దేశంలో ఇలాంటి ఘనత సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈక్యామ్స్, ఈ-ఎంఐపీపీ, ఈ-ఎఫ్ఆర్ఎం, బ్లూబటన్ వంటి సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులకు అనిల్ ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిసింది.

## చంద్రబాబుతో రమేశ్ రాథోడ్ భేటీ

**అమరావతి, మార్చి18(పీపుల్స్ మోటివేషన్) :**

టీడీపీ అధినేత చంద్రబాబు ను అదిలాబాద్ మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ కలిశారు. ప్రస్తుతం ఆయన బిజెపిలో ఉన్నారు. గతంలో టిడిపి నుంచి ఉమ్మడి ఎపిలో ఆదిలాబాద్ ఎంపిగా గెలిచారు. దీంతో ఒక్కసారిగా కలకలం రేగింది. రమేష్ రాథోడ్ ఎందుకు చంద్రబాబుని కలిశారనే చర్చ తెలంగాణ లో ప్రారంభమైంది. రమేష్ రాథోడ్ మాత్రం తాను మర్యాదపూర్వకంగా చంద్రబాబును కలవడానికి వచ్చానని చెబుతున్నారు. సుదీర్ఘ కాలం పాటు టీడీపీలో పని చేసిన ఆయనకు చంద్రబాబుతో మంచి సన్నిహిత సంబంధాలున్నాయి. ప్రస్తుతం ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీకూటమిగా ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే తిరిగి ఆదిలాబాద్ ఎంపీ టికెట్ కోసం ప్రధాని మోదీకి సిఫార్సు చేయాలని చంద్రబాబును రమేష్ రాథోడ్ కోరినట్టుగా ప్రచారం జరుగుతోంది.

# శక్తిపై పోరాట వ్యాఖ్యల వక్రీకరణ

**మోడీ తీరుపై మండిపడ్డ రాహుల్**

**న్యూఢిల్లీ, మార్చి18(పీపుల్స్ మోటివేషన్) :**

'శక్తి'పైనే పోరాటం అంటూ తాను చేసిన వ్యాఖ్యలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వక్రీకరించారని రాహుల్ గాంధీ అన్నారు. ముంబైలో రాహుల్ సోమవారంనాడు చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన నేపథ్యంలో ఆయన తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తన వాదన వినిపించారు. మోదీ నా మాటలు ఇష్టపడరు. ఆయన నా మాటలు వక్రీకరించేందుకు, అర్థం మార్చిచెప్పేందుకు ప్రయత్నించారు. ఎందుకంటే... ఆయనకు నేను లోతైన సత్యాన్ని చెప్పిన విషయం బాగా తెలుసు' అని రాహుల్ అన్నారు. ఎవరిమీదైతే తాము పోరాటం సాగిస్తున్నామో దానినే శక్తి అని తాను సంబోధించానని, ఆ శక్తి మోదీనే అని అన్నారు. ఆ శక్తి భారతదేశ వాణిని, సంస్థలను, సీబీఐ, ఐటీ శాఖ, ఈడీ, ఎన్నికల కమిషన్, మీడియా, పరిశ్రమలు, రాజ్యాంగ వ్యవస్థను తమ చెప్పుచేతుల్లో పెట్టుకుంటోందని వ్యాఖ్యానించారు. ఆ పవర్‌తోనే నరేంద్ర మోదీ వేలకోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తుండగా, స్వల్పమైన రుణాలను కూడా తీర్చలేక రైతులను ఆత్మహత్యలకు ప్రేరేపిస్తోందని విమర్శించారు. 'శక్తి' వ్యాఖ్యల వివాదం ముంబైలో ఆదివారం జరిగిన 'భారత్ జోడో న్యాయయాత్ర' ముగింపు సమావేశంలో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ, మోదీపై పోరాటం వ్యక్తిగతం కాదన్నారు. శక్తి(అధికారం)కి వ్యతిరేకంగా తాము పోరాడుతున్నామని, ఇక్కడ శక్తి అంటే ఏమిటనే ప్రశ్న ఉందని అన్నారు. రాజు (మోదీ) ఆత్మ ఈవీఎంలు, ఈడీ, సీబీఐ, ఆదాయం పన్ను సంస్థల్లో ఉందని, అవి లేకుండా గెలవలేరని విమర్శించారు. ఆయన వ్యాఖ్యలను ప్రధాన మంత్రి మోదీ తెలంగాణలోని జగిత్యాలలో సోమవారం జరిగిన ర్యాలీలో తిప్పికొట్టారు. తమ పోరాటం శక్తితోనేనంటూ 'ఇండి' కూటమి చెబుతోందని, తన వరకూ ప్రతి తల్లి, చెల్లి, కూతురు అంతా శక్తిస్వరూపాలేనని, శక్తి రూపంలో వారిని ఆరాధిస్తానని, తాను భరతమాత ఆరాధకుడినని చెప్పారు. ఈ శక్తిని అంతం చేస్తామంటూ 'ఇండి' కూటమి సవాలును ఎదుర్కొనేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు.

## గవర్నర్ తమిళసై రాజీనామా

- ధృవీకరించిన రాజ్‌భవన్ వర్గాలు
- రాష్ట్రపతికి రాజీనామా లేఖ సమర్పణ
- రానున్న ఎన్నికల్లో తమిళనాడు నుంచి పోటీ

**హైదరాబాద్, మార్చి18(పీపుల్స్ మోటివేషన్) :**

గవర్నర్ పదవికి తమిళిసై సౌందరరాజన్ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు పంపించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి కూడా రాజీనామా చేశారు. కాగా, లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడు నుంచి తమిళసై పోటీ చేస్తారని తెలుస్తున్నది. చెన్నై సెంట్రల్ లేదా తూత్తుకూడి నుంచి బీజేపీ టికెట్ ఇవ్వనున్నట్లు సమాచారం. 2014 నుంచి 2019, సెప్టెంబర్ వరకు తమిళనాడు బీజేపీ అధ్యక్షురాలిగా తమిళసై పనిచేసిన విషయం తెలిసిందే. అయితే గతకొంత కాలంగా తమిళిసై ప్రత్యక్ష రాజకీయాల్లో వస్తున్నారని ప్రచారం జరుగుతున్నది. 2019 సెప్టెంబర్ 8న తెలంగాణకు గవర్నర్‌గా తమిళిసై నియమితులయ్యారు. దీంతో ఈ పదవిని నిర్వహించిన తొలి మహిళగా నిలిచారు. ఆతర్వాత పుదుచ్చేరి ఇంచార్జ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా అదనపు బాధ్యతలు చేపట్టారు. తమిళిసై సౌందర రాజన్ 20 ఏళ్లకు పైగా రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. బీజేపీలో ఆమె క్రియాశీలకంగా పనిచేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో దక్షిణ చెన్నై పార్లమెంట్ స్థానం నుంచి ఆమె పోటీ చేసి ఓడిపోయారు. 2011లో వెలచ్చేరి, 2016లో విరుగంపాక్కం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేశారు.గవర్నర్ పదవి చేపట్టడానికి ముందు తమిళనాడు బీజేపీ చీఫ్‌గా వ్యవహరించిన ఆమె ఇప్పుడు అదే రాష్ట్రం నుంచి లోక్‌సభ బరిలోకి దిగనున్నారని సమాచారం. ఆమె రాజీనామాను రాజ్‌భవన్ కూడా ధృవీకరించింది. మూడేళ్ల పాటు తెలంగాణకు గవర్నర్‌గా వ్యవహరించిన తమిళిసై రాజీనామా తెలంగాణలో చర్చనీయాంశంగా మారింది. గత సీఎం కేసీఆర్ తో ఢీ అంటే ఢీ అన్న సమయంలో కూడా ఆమె రాజీనామా చేయాలని కూడా ఆమె చెప్పలేదు. తమిళిసై ప్రత్యక్ష రాజకీయాల్లోకి తిరిగి రావాలనుకుంటున్నారు. 2019లో తెలంగాణకు తమిళిసై గవర్నర్‌గా వచ్చారు. తెలంగాణ తొలి మహిళా గవర్నర్ తమిళిసై కావడం విశేషం. మూడేళ్లకు పైగా తెలంగాణలో గవర్నర్ గా విధులు నిర్వర్తించారు. గవర్నర్‌గా ఉండి రాజ్‌భవన్‌లో ప్రజాదర్బార్ నిర్వహించిన ఘనత కూడా తమిళిసైదే. రాజ్‌భవన్ ముందు ఫిర్యాదు బాక్స్ పెట్టిన తొలి గవర్నర్‌గా ప్రసిద్ధి చెందారు. గిరిజన విద్యార్థులకు అండగా నిలిచారు. తమిళనాడు లోక్‌సభ ఎన్నికల్లో ఆమె పోటీ చేయనున్నారని సమాచారం. చెన్నై సౌత్, తిరునల్వేలి, కన్యాకుమారిలో.. ఏదో ఒకచోట పోటీ చేసే యోచనలో ఉన్నారు. నాడార్ సామాజిక వర్గానికి చెందిన తమిళిసై తిరునల్వేలి, కన్యాకుమారి నుంచి పోటీ చేస్తారని కూడా టాక్ నడుస్తోంది. దీనికి కారణం అక్కడ సొంత సామాజికవర్గం ఎక్కువగా ఉండటమే.

## ఫిల్మ్‌నగర్‌లో విషాదం

- చెరువుల పడి బాలుడి గల్లంతు

**హైదరాబాద్, మార్చి18(పీపుల్స్ మోటివేషన్) :**

జూబ్లీహిల్స్ నగరంలోని ఫిల్మ్‌నగర్‌లో విషాదం చోటు చేసుకుంది. చెరువు వద్ద ఆడుకునేందుకు వెళ్ళి ప్రమాదవశాత్తు ఓ బాలుడు చెరువులో పడ్డాడు. అయితే విషయం గమనించిన మరో బాలుడు పవన్.. బాలుడిని కాపాడేందుకు వెళ్ళి నీటిలో మునిగాడు. ఇద్దరు బాలురను గమనించి స్థానికులు వారిని రక్షించేందుకు వెంటనే చెరువులోకి దూకారు. అయితే మొదట మునిగిన బాలుడిని స్థానిక యువకులు కాపాడారు. కానీ కాపాడేందుకు వెళ్ళిన పవన్ కోసం ఎంత గాలించినా ఆచూకీ దొరకని పరిస్థితి. డీఆర్ఎఫ్ టీమ్ గత సాయంత్రం నుంచి రాత్రి వరకు గాలింపు చర్యలు చేపట్టింది. సోమవారం ఉదయం మరోసారి గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ పవన్ ఆచూకీ దొరకలేదు.

## తెలంగాణలో టెన్త్ పరీక్షలు ప్రారంభం

- నిముషం గడువు ఎత్తేసిన బోర్డు
- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

**హైదరాబాద్, మార్చి18(పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణ వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభ మయ్యాయి. 18నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు జరుగనున్నాయి. ఉదయం 9:30 గంటల నుంచి టెన్త్ పరీక్షలు మొదలయ్యాయి. ఇప్పటికే పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గంట ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ఈ ఏడాది 5.05 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈసారి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతి ఇస్తామని అధికారులు తెలపడంతో విద్యార్థులుఉ ఊపిరి పీల్చుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2,676 పరీక్ష కేద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రానికి ఒకరు చొప్పున 2,676 చీఫ్ సూపరిటెండెంట్‌లను నియమించారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 30000 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు అధికారులు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో ప్రత్యేకంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు సీసీ కెమెరాలను అధికారులు మానిటర్ చేయనున్నారు. మాస్ కాపీ చేసిన విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

## జగిత్యాల సభలో మోడీ అసత్యాలు: జీవన్ రెడ్డి

**జగిత్యాల, మార్చి18(పీపుల్స్ మోటివేషన్) :**

జగిత్యాల సభలో ప్రధాని మోదీ అబద్దాలు మాట్లాడారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. పసుపు సాగు పట్ల రైతులకు నమ్మకం లేదన్నారు. పసుపుకు కనీస మద్దతు ధర మోదీ ఇవ్వడం లేదని అన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు డిమాండ్ ఎప్పటి నుంచో ఉందన్నారు. నిన్నటిదాకా అధికారంలో ఉన్నది మీరే కదా అని ప్రశ్నించారు. షుగర్ ఫ్యాక్టరీ అప్పుడే ఎందుకు ఓపెన్ చెయ్యలేదని ప్రశ్నించారు. ఐదేళ్లుగా ఏం చేశావ్ అరవింద్ అని నిలదీశారు. షుగర్ ఫ్యాక్టరీ మూతకు కారణం బీజేపీనే అని ఆరోపించారు. 'మీరే మూసి మీరే తెరుస్తా అంటారా. మోదీ వేషం రెండు సార్లు చూసినం' అని జీవన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

## ఎన్నికల్లో ఇసి నిబంధనలు

- రోజువారీ ఖర్చులు తెలపాల్సిందే

**న్యూఢిల్లీ, మార్చి18(పీపుల్స్ మోటివేషన్) :**

లోక్‌సభ ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ తేదీలు ప్రకటించడంతో దేశవ్యాప్తంగా ఎన్నికల వేడి రాజుకుంది. అభ్యర్థుల ప్రకటనతో ప్రధాన పార్టీలు తలమునకలయ్యాయి. గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రచిస్తున్నాయి. ఎన్నికలు అనగానే ఎంతో వ్యయంతో కూడుకున్న వ్యవహారం. ఒక్కో అభ్యర్థికి లక్షల నుంచి కోట్ల రూపాయల వరకు ఖర్చవుతుంది. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన చేసింది. రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు మార్గదర్శకాలు విడుదల చేసింది. లోక్‌సభ అభ్యర్థులెవరూ రూ.95 లక్షలకు మించి ఖర్చు చేయరాదని అసెంబ్లీ అభ్యర్థి రూ.40 లక్షలకు మించి ఖర్చు చేయకూడదని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రతి అభ్యర్థి నామినేషన్ దాఖలుతో పాటు రోజువారీ ఎన్నికల ఖర్చులను డైరీలో నమోదు చేయాలి. ఎన్నికల క్రతువు పూర్తయ్యేంత వరకు అన్ని లెక్కలను రాసుకోవాలి. ఓటర్ల సంఖ్య ఆధారంగా ఈసీ గరిష్ఠ వ్యయ పరిమితిని నిర్ణయిస్తుంది. రాజకీయ పార్టీలకు ఈ పరిమితి నుంచి మినహాయింపు ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో గరిష్ఠ వ్యయ పరిమితి 20 ఏళ్లలో దాదాపు 4 రెట్లు పెరిగింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. ఈ సమయంలో అభ్యర్థులు లేదా కార్యకర్తలు తమ వద్ద రూ.50 వేలకు మించి నగదు ఉంచుకోవడానికి వీలు లేదు. బహిరంగ సభలు, ర్యాలీలు, ప్రకటనలు, పోస్టర్లు, బ్యానర్లు, వాహనాలు, టీ, బిస్కెట్లు, బెలూన్‌లు వంటి ప్రతి వస్తువుపై ఖర్చు వివరాలను చెప్పాల్సి ఉంటుంది. ఎన్నికల సంఘం సైతం ఈ ఖర్చులకు ధరలు నిర్ణయించింది. గ్రామీణ ప్రాంతాల్లో నెలవారీ ఆఫీసు అ÷-దదె రూ. 5000 కాగా నగరాల్లో రూ.10,000గా స్పష్టం చేసింది. కప్పు టీ ధర రూ.8 కాగా సమోసా ధర రూ.10. బర్ఫీ కిలో రూ.200, బిస్కెట్లు రూ.150, బ్రెడ్ పకోడా రూ.10, శాండ్‌విచ్ రూ.15, జిలేబీ రూ.140గా నిర్ణయించారు.

## రెండాకుల గుర్తుపై వివాదం

- పన్నీర్‌సెల్వంకు మద్రాసు హైకోర్టులో చుక్కెదురు

**చెన్నై, మార్చి18(పీపుల్స్ మోటివేషన్) :**

అన్నాడీఎంకే బహిష్కృత నేత ఓ.పన్నీర్‌సెల్వంకు మద్రాసు హైకోర్టులో సోమవారంనాడు చుక్కెదురైంది. అన్నాడీఎంకే అధికారిక లెటర్‌హెడ్, రెండాకుల గుర్తు, పార్టీ జెండాను ఆయన వినియోగించుకోరాదని కోర్టు తీర్పునిచ్చింది. అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి కె.పళనిస్వామి వేసిన పిటిషన్‌పై జస్టిస్ ఎన్.సతీష్‌కుమార్ ఈ ఆదేశాలు జారీ చేశారు. అన్నాడీఎంకే లెటర్‌హెడ్, గుర్తు, జెండా ఉపయోగించకుండా ఓపీఎస్‌ను నిలువరించాలని పళనిస్వామి గతంలో పిటిషన్ వేశారు. దీనిపై 2003 నవంబర్ 7న జస్టిస్ సతీష్ కుమార్ తాత్కాలిక ఆదేశాలిస్తూ, ఓపీఎస్ వీటిని ఉపయోగించుకోరాదన్నారు. ఓపీఎస్ తిరిగి మూడు అప్పీల్స్ చేయగా, న్యాయమూర్తులు ఆర్.మహదేవన్, మొహమ్మద్ షఫీక్‌తో కూడిన ధర్మాసనం ఆ అప్పీల్స్‌ను తోసిపుచ్చింది. అయితే, ఈ ఉత్తర్వును వెకేట్ చేయాలని కోరుతూ అవసరమైన అప్లికేషన్లతో సింగిల్ జడ్జిని ఆయన ఆశ్రయించేందుకు ధర్మాసనం అనుమతించింది. దీనిపై ఇరువర్గాల వాదనలు విన్న జస్టిస్

సతీష్‌కుమార్ తాజా ఆదేశాలు ఇచ్చారు. అన్నాడీఎంకే లెటర్‌హెడ్, రెండాకుల గుర్తు, పార్టీ జెండాకు దూరంగా ఉండాలంటూ తీర్పునిచ్చారు. పార్టీపై పట్టు కోసం పళనిస్వామి, పన్నీర్‌సెల్వం మధ్య తలెత్తిన విభేదాలతో 2022 జూలైలో జరిగిన అన్నాడీఎంకే జనరల్ కౌన్సిల్ సమావేశం పన్నీర్ సెల్వంపై బహిష్కరణ వేటు వేసింది. ఆ తర్వాత అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి పదవికి పళనిస్వామి

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం । మార్చి । 19 । 2024


# తెలుగు రాష్ట్రాల్లో మోడీ జోష్

సార్వత్రిక ఎన్నికల నగారా మోగడం ఆలస్యం..బిజెపి రంగంలోకి దూకింది. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో మోడీ పర్యటనతో జోష్ నింపింది. ఏకకాలంలో రెండు రాష్ట్రాల్లో మోడీ సభలు విజయవంతం అయ్యాయి. మల్కాజిగిరిలో రోడ్ షోతో మొదలు, నాగర్ కర్నూలు, జగిత్యాలలో భారీ బహిరంగ సభలు నిర్వహిం చారు. అలాగే ఎపిలో కూడా మోడీ శంఖారావం పూరించారు. టిడిపి-జనసేన కూటమితో కలసి తొలిసారిగా ఎన్నికల రంగంలోకి దిగారు. మోడీ రాకతో బిజెపి శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. అలాగే చేరికలను కూడా బిజెపి ప్రోత్సహిస్తోంది. ఇతర పార్టీల నుంచి వచ్చి చేరేవారితో బిజెపి కొంత బలం పుంజుకుంది. మోడీ గ్యారెంటీ పేరుతో ఎక్కడికి వెళ్లినా ప్రధాని మోడీ మార్మోగిస్తున్నారు. జైభారత్, జాశ్రీరామ్ నినాదాలు మోగిస్తున్నారు. ప్రజలు కూడా మోడీపట్ల సానుకూలతనే ప్రకటిస్తున్నారు. స్థానికంగా బిజెపికి ఎలాంటి బలం లేకున్నా మోడీ మేనియా ఉందనడంలో సందేహం లేదు. ఇకపోతే సార్వత్రిక ఎన్నికలకు ముందు జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికలతో బిజెపి తీరుగలేని ఆధిపత్యం సాధించింది. బిజెపికి ప్రత్యామ్నాయం అంటూ తొడగొట్టిన పార్టీలన్నీ చతికిల పడ్డాయి. మోడీ, అమిత్ షాల వ్యూహం ముందు ఇప్పుడు ఎవరి వ్యూహం పనిచేయడం లేదు. ఈ క్రమంలో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో విపక్షాలు ఎలాంటి వ్యూహం అనుసరిస్తాయన్నదే ముఖ్యం. ఎందుకంటే మోడీ వ్యూహం ఇప్పటికే సిద్దం అయి ఉంటుంది. అది ఏంటన్నది త్వరలో బయటకు రానుంది. ఈ క్రమంలో విపక్షం నుంచి ఉమ్మడి ప్రధాని అభ్యర్థిగా ఎవరు ఉంటున్నది ఆసక్తిగా మారింది. కాంగ్రెస్‌తో కలసి ఉమ్మడి ప్రధాని అభ్యర్థిని ప్రకటించే విషయంలో ఏ ఒక్క పార్టీ కూడా ఇప్పటికీ ప్రయత్నాలు మొదలు పెట్టలేదు. ప్రత్యామ్నాయ వేదిక ఏర్పాటు చేస్తామని ప్రకటించిన కెసిఆర్ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో చలతికిల పడ్డారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు తరవాత అనూహ్యంగా బీహార్ సిఎం నితీశ్ కుమార్ మరోమారు ఎన్డీఎ గూటికి చేరడంతో ఇండియా కూటమి బలహీనపడింది. ఎపిలో జగన్ ప్రభుత్వం తీరుపై మోడీ తొలిసారిగా ఘాటు విమర్శలు చేశారు. తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం హయాంలో జరిగిన అవినీతిపైనా మోడీ విమర్శలు గుప్పిం చారు. ఈ క్రమంలో మరోసారి పీఠమెక్కడానికి బిజెపి సిద్ధమవుతోంది. ఈ క్రమంలో ప్రత్యామ్నాయ రాజకీయ వేదికకు ఇదే సరైన సమయం అయినా అది గట్టిగా నిలబడలేక తంటాలు పడుతోంది. ఎన్నికల్లో ఎన్‌డిఎకు గట్టి పోటీ ఇస్తారా లేదా అన్నది చూడాలి. విపక్షాలు ఐక్యతకు కూడా ఇదో పరీక్ష. ఇక్కడి నుంచే ఇక ఉమ్మడి ఎజెండాతో ముందుకు సాగితే సానుకూల అవకాశాలు ఉంటాయి. మోడీని ఎన్నికల్లో మాత్రమే ఎదరించకుండా..మోడీ విధానాలను ఎదరించేందుకు ఇక నిరంతరంగా శ్రమించాల్సిన బాధ్యతను తీసు కుంటే తప్ప ప్రజలు నమ్మరు. అందుకు ప్రాంతీయ పార్టీలు అనుసరించే వ్యూహం ఏంటన్నది మున్ముందు బయటపడనుంది. ఇదిలావుంటే లోక్‌సభ ఎన్నికలు తెలంగాణలోని మూడు ప్రధాన పార్టీలకూ విషమ పరీక్షగా ఉండబోతున్నాయి. దశాబ్దం తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సుస్థిరంగా కొనసాగాలంటే ఆ పార్టీ కనీసం ఓ పది లోక్‌సభ సీట్లు గెలవగలగాలి. లేకుంటే కష్టమే కాగలదు. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా ఎదగాలంటే ఇప్పుడు ప్రధాన ప్రతిపక్ష స్థానాన్ని కొట్టేయాలని చూస్తున్న భారతీయ జనతా పార్టీ, తన ఆకాంక్ష నెరవేరాలంటే కనీసం ఐదారు స్థానాలు గెలుచుకోవాలి. మూడు నెలల క్రితం అధికారాన్ని కోల్పోయిన భారత రాష్ట్ర సమితి విచిత్రమైన పరిస్థితిలోకి జారిపోయింది. లోక్‌సభ ఎన్నికల్లో కనీసం రెండు మూడు స్థానాలైనా గెలుచుకొని సగం పైగా స్థానాలలో ద్వితీయ స్థానంలో నిలబడని పక్షంలో ఆ పార్టీ మనుగడే ప్రశ్నార్థకం అవుతుంది. ప్రస్తుత అంచనాల ప్రకారం భారత రాష్ట్ర సమితి ఒకటి రెండు స్థానాలైనా గెలుస్తుంది అన్న ప్రశ్న రాజకీయ పరిశీలకుల నుంచి వినిపిస్తోంది. ఎందుకంటే ఆ పార్టీలో ఇప్పుడు పోటీకి అభ్యర్థులు వెనక్కి తగ్గారు. దక్షిణ తెలంగాణలోని కొన్ని స్థానాలలో ఆ పార్టీ ద్వితీయ స్థానానికే పరిమితం కావడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రధాన పోటీ కాంగ్రెస్-బీజేపీ మధ్యనే కేంద్రీకృతం అయిందన్న అభిప్రాయం బలంగా వ్యాపిస్తోంది. మరోవైపు బిఆర్‌ఎస్ నుంచి ఎంపిలు, ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. అలాగే సిట్టింగ్ ఎంపీలు కొందరితో పాటు మాజీ ఎంపీలు సైతం పార్టీని వదిలి



బీజేపీలో చేరుతున్నారు. ఎన్నికల వరకు ఎమ్మెల్యేలు అందరూ ఐక్యంగా పార్టీకి అండగా ఉంటారా? అన్న సందేహాలు కూడా మొదలయ్యాయి. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ముఖ్యులతో టచ్‌లోకి వెళ్లారు. దానం లాంటి వారు అడుగేశారు. కాంగ్రెస్ గేట్లు తెరిచిందని సిఎం రేవంత్ ప్రకటించారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను తమవైపు తిప్పుకొనే విషయంలో ఇంతకాలం విముఖంగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాజాగా మనసు మార్చుకున్నట్లు తెలిసింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత ప్రభుత్వం సుస్థిరంగా ఉండాలంటే పార్టీ బలాన్ని పెంచుకోవాల్సిన అవసరాన్ని ఆయన గుర్తించారు. గతంలో కేసీఆర్‌కు కూడా ఇలాగే వ్యవహరించి తోవచూపారు. ఇకపోతే జగన్ సర్కార్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన తొలి సభ సక్సెస్ అయ్యింది. ఏపీ సీఎం జగన్ అధికారం, డబ్బు అండతో విర్రవీగుతున్నారని మూడు పార్టీల నేతలు విరుచుకుపడ్డారు. టీడీపీ, బీజేపీ, జనసేన ఆధ్వర్యంలో చిలకలూరిపేట మండలం బొప్పూడిలో ఏర్పాటు చేసిన 'ప్రజాగళం' బహిరంగ సభకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రాబోయేది కూటమి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఇసుక తవ్వకాలతో సీఎం జగన్ బినామీలు రూ.40 వేల కోట్లు దోచేశారు. రాష్ట్రం డ్రగ్స్ కు రాజధానిగా మారింది. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి దిగజారిపోయింది. ఏపీకి రావాల్సిన ఎన్నో పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. ఇలా జగన్ అవినీతి వల్ల ఎపి అభివృద్ధి వెనక్కి పోయిందని విరుచుకుపడ్డారు. మొత్తంగా టిడిపి కూటమిలో మోడీ రాకతో జోష్ నిండింది. రెండు రాష్ట్రాల్లో మోడీ మేనియా ఏ మేరకు పనిచేస్తుందో చూడాలి.

# గేట్లు తెరిచిన కాంగ్రెస్





- **కెసిఆర్ చూపిన బాటలో పయనం**
- **బిఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరికే లక్ష్యం**
- **పార్లమెంట్‌లో పది స్థానాలు గెలవాలన్న పట్టుదల**

**హైదరాబాద్, మార్చి18(పీపుల్స్ మోటివేషన్) :**

కాంగ్రెస్ గేట్లు తెరిచింది. పార్లమెంట్ ఎన్నికల ముందు వ్యూహాత్మకం గా పార్టీలోకి చేరికలు మొదలయ్యాయి. దానం నాగేందర్, రంజిత్ రెడ్డిలు తొలి అడుగు వేశారు. ఇప్పటికే పసునూరి దయాకర్, కోరేరు కోనప్ప కూడా చేరారు. ప్రధానంగా ఎంపి ఎన్నికల్లో విజయం లక్ష్యంగా కాంగ్రెస్ అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకోవడంపై ప్రధానంగా దృష్టి సారించారు. కెసిఆర్ చూపిన తోవలేనే నడుస్తున్నారు. గతంలో అంటే 2014లో టిఆర్‌ఎస్‌కు 63 మంది ఎమ్మెల్యేలే ఉండేవారు. దీంతో ప్రభుత్వ సుస్థిరత కోసం తెలుగుదేశం, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కెసిఆర్ టీఆర్‌ఎస్‌లో చేర్చుకున్నారు. రాజకీయ పునరేకీకరణ అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ బలం కూడా 64 కావడం విశేషం. ఈ కారణంగా నాడు కేసీఆర్ చూపిన బాటలో ఇప్పుడు తాము కూడా బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటే తప్పేమిటి అని కాంగ్రెస్ ముఖ్యులు ప్రశ్నిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం జంట నగరాలు, రంగారెడ్డి జిల్లాల నుంచి గెలిచిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలలో అత్యధికులు కాంగ్రెస్ పార్టీతో టచ్‌లోకి వెళ్లారు. చేరికలకు తలుపులు తెరిస్తే గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్‌ఎస్‌కు ఒక్క ఎమ్మెల్యే కూడా మిగలకపోవచ్చునని అంటున్నారు. ప్రస్తుతానికి ఇద్దరు మినహా మిగతా వారంతా కాంగ్రెస్‌లో చేరడానికి సుముఖత వ్యక్తంచేస్తున్నారు. తమాషా ఏమిటంటే, గ్రేటర్‌లో గెలిచిన శాసనసభ్యులు అందరూ గతంలో తెలుగుదేశం, కాంగ్రెస్ తరఫున గెలిచి బీఆర్‌ఎస్‌లో చేరినవారే. తాజా సమాచారం ప్రకారం పదిహేను మందికి పైగా ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిపోవడానికి సిద్ధంగా ఉన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్‌తో పాటు, రంగారెడ్డిలో బిఆర్ఎస అత్యధికంగా సీట్లు గెల్చుకోవడంతో ఆ పార్టీ 39 స్థానాల్లో గెలుపొందింది. మేం గేట్లు తెరిస్తే బిఆర్‌ఎస్‌లో ఆ ముగ్గురే మిగులుతారని సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. అంటే ఆ ముగ్గురు తప్ప అందరినీ చేర్చుకునే కార్యక్రమం మొదలయ్యిందా అన్నది చూడాలి. లోక్‌సభ ఎన్నికలలోపే ఈ చేరికలు జరిగిపోతే భారత రాష్ట్ర సమితికి కోలుకోలేని దెబ్బ తగలడం ఖాయంగా ఉంది. ఫిరాయింపులకు గతంలో తెర లేపింది కేసీఆరే కనుక ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అదే పనిచేసినా వారిని ప్రశ్నించే నైతికత వారికి లేదు. ఈ పరిస్థితిని అనుకూలంగా మలచుకోవడానికి కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. 2014లో అత్తెసరు మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసి వచ్చినందున ఫిరాయింపులను ప్రోత్సహించినా కేసీఆర్‌ను ప్రజలు సమర్థించారు. 2018లో 88 స్థానాలను గెలుచుకున్నప్పటికీ ఫిరాయింపులను ప్రోత్సహించడాన్ని ప్రజలు ఆక్షేపించారు. ఈ నేపథ్యంలో పార్టీలో చేరడానికి ముందుకొచ్చే శాసనసభ్యులకు తలుపులు తెరవాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయానికి వచ్చింది. ఇప్పుడు తాము ఆ పనిచేయకపోతే ఎన్నికల తర్వాత బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు భారతీయ జనతా పార్టీలో చేరిపోతారని కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నారు. దీంతో చేరికలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు చెబుతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కనీసం పది స్థానాలను గెలవడం కాంగ్రెస్ ముందున్న ప్రధాన లక్ష్యంగా ఉంది. ఇన్ని సీట్లు గెలిస్తే తప్ప కాంగ్రెస్ పదిలంగా ఉండదు. ఇందుకోసం రేవంత్ రెడ్డి వ్యూహాన్ని సిద్ధం చేస్తున్నారు. అందుకే పార్లమెంట్ ఎన్నికలు తమ వందరోజుల పాలనకు రెఫరెండంగా ప్రకటించారు. గెలిచినా, గెలవకపోయినా తనదే బాధ్యతని అన్నారు. ఇక భారతీయ జనతా పార్టీ విషయానికి వస్తే, ఆ పార్టీ గత శాసనసభ ఎన్నికల్లో ఎనిమిది స్థానాలను మాత్రమే గెలుచుకున్నప్పటికీ ప్రస్తుతం మంచి ఊపు మీదే ఉంది. దక్షిణ తెలంగాణలో పార్టీ బలహీనంగా ఉన్న విషయాన్ని గమనించిన కమలనాథులు ఆ దిశగా దృష్టి సారించారు. ప్రజల్లో పట్టున్న నాయకులను గుర్తించి ఎంపీ అభ్యర్థులుగా బరిలో దించే ప్రయత్నాల్లో ఉన్నారు. ఖమ్మం నుంచి జలగం వెంకట్రావ్, మహబూబాబాద్ నుంచి సీతారాం నాయక్‌ను పార్టీలో చేర్చుకున్నారు. గత ఎన్నికల్లో నాలుగు సీట్లు గెలుచుకున్న బీజేపీ ఇప్పుడు అంతకంటే ఎక్కువ సీట్లు గెలుచుకోవడం కోసం పావులు కదుపుతోంది. ఐదు, అంతకు మించి సీట్లు గెలుచుకోగలిగితే రాష్ట్రంలో బీజేపీ ప్రధాన ప్రతిపక్షంగా అవతరిస్తుంది. ఈ క్రమంలో బిఆర్‌ఎస్‌ను బలహీన పరిచే కార్యక్రమంలో వారు కూడా అడుగులు వేస్తున్నారు. కవిత అరెస్ట్‌తో కెసిఆర్, ఆయన కుటుంబం ఆ వైపు దృష్టి సారించింది. ఇప్పుడు పార్టీలో ఏం జరుగుతున్నా పెద్దగా ప్రయత్నాలు చేయడం లేదు. ప్రధాని మోదీ ఇప్పటికే తెలంగాణలో రెండు రోజులు ప్రచారం చేశారు. తెలంగాణలో బలపడితే ఆ తర్వాత ఇతర దక్షిణాది రాష్ట్రాలకు విస్తరించవచ్చునన్నది కమలనాథుల వ్యూహంగా ఉంది. తెలంగాణలో దూకుడు ప్రదర్శిస్తే మెజారిటీ సీట్లు గెలుచుకోవచ్చునని బిజెపి నేతలు లెక్కలు వేసుకుం టున్నారు.ప్రధాని మోదీ గ్లామర్ అదనపు బలం కనుక లక్ష్య సాధన అసాధ్యం కాదని బీజేపీ నాయకులు నమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల తర్వాత బీజేపీ నుంచి ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థతకు గీటురాయి కానుంది. ఇందులో అసలు సిసలు విషమ పరీక్షను కేసీఆర్ ఎదుర్కోబోతున్నారు.

## జగన్‌కు ప్రజలు రెండు బటన్లు నొక్కేనా ?

- **బిజెపి కలయికతో టిడిపిలో రెట్టించిన ఉత్సాహం**
- **ముప్పేట విమర్శలతో జగన్‌కు గట్టిపోటీ**

**అమరావతి, మార్చి18(పీపుల్స్ మోటివేషన్) :**

తను నొక్కిన విధంగా రెండు బటన్లు నొక్కాలని, ఒకటి అసెంబ్లీ, రెండోది పార్లమెంట్‌కు అంటూ జగన్ చేస్తున్న ప్రకటనతో ప్రజలు ఏ మేరకు స్పందిస్తారన్నది రానున్న ఎన్నికల్లో తేలనుంచి ఇప్పటికే టిడిపి-జనసేన కూటమి దూసుకుపోతున్న తరుణంలో బిజెపి కూడా కూటమిలో చేరడంతో ఎపిలో ఇక పోటీ గట్టిపడింది. ఇది ఓరకంగా అధికార వైకాపాకు పెద్ద సవాల్‌గా మారనుంది. చంద్రబాబు పాలన అంటేనే గ్రాఫిక్స్ మాయాజాలం అని, అమరావతి భ్రమరావతి అంటూ ఇంతకాలం జగన్ ప్రచారం చేశారు. కానీ రాజధాని లేకండా ఐదేళ్ల పాలనతో ప్రజల ఖాతాల్లో నగదు జమ చేస్తూ బటన్ నొక్కుతూ వచ్చారు. రాజధాని అమరావతి నిర్మాణం ఎలా ఉండబోతున్నదో వివరించడానికే అప్పట్లో చంద్రబాబు గ్రాఫిక్స్‌లో చూపించారు. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన వైసీపీ ప్రచారాన్ని నమ్మిన ప్రజలు జగన్మోహన్ రెడ్డికి అధికారం కట్టబెట్టారు. ఈ ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో భవిష్యత్ ప్రణాళికలు అటుంచి, అమరావతి లేకుండా పోయింది. పోలవరం పడకేసింది. పారిశ్రామిక ప్రగతి ఊసే లేకుండా పోయింది. అన్నిరంగాల్లో దోపిడీలో ఎపి వార్తల్లో నిలిచింది. బడుగు బలహీనవర్గాలపై దాడులు జరిగాయి. మర్డర్లు సులువుగా సాగాయి. ఇప్పుడు ఇవన్నీ ప్రజలముందుకు వస్తున్నాయి. టిడిపి కూటమి బలంగా ప్రచారంలో ఇవన్నీ ఎండగడుతోంది. చంద్రబాబు కుప్పంనకు కూడా ఏమీ చేయలేదని, నేను కృష్ణా నీళ్లు తెచ్చానని జగన్ ప్రకటించారు. చంద్రబాబు పాలనలో ఒక్కటంటే ఒక్క పనైనా ఉందా అంటూ నిలదీస్తూ వచ్చారు. ఈ ఐదేళ్లలో జగన్ ఇసుక, లిక్కర్, వ్యాపారాలతో దోచుకుందని ఆరోపణలు ఉన్నాయి. జగన్‌ను ఫేక్ ముఖ్యమంత్రి అని, జగన్ పాలనను ఫేక్ పాలన అని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. సంక్షేమ పథకాల అమలులో లంచాలకు తావు లేకుండా చేశామని జగన్ చెప్పుకుంటున్నారు. సంక్షేమ పథకాలను పైసా లంచం లేకుండా అందిస్తున్నామని ఆయన ప్రచారం చేస్తున్నారు. గెలవలేకనే చంద్రబాబు పొత్తుల కోసం వెంపర్లాడుతున్నారని విమర్శలు చేస్తూ వచ్చారు. అయితే ఎన్నికల్లో ఇవన్నీ మామూలు. ప్రజలు పొత్తులను తప్పుపట్టరు. ఇకపోతే పోటీకి సరైన అభ్యర్థులు లేక.. ప్రకటించిన అభ్యర్థులను కూడా మార్చివేస్తున్న జగన్ సారథ్యంలోని వైఎస్సార్‌సీపీ ఉలిక్కిపడే సర్వే వచ్చింది. ఏపీ ఓటర్ల నాడికి అద్దం పట్టేలా 'పయనీర్ పోల్ స్టాటజీస్ ప్రైవేటు లిమిటెడ్' లేటెస్ట్ సర్వేను విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 175 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ-జనసేన కూటమి 104 స్థానాల్లో విజయకేతనం ఎగురవేస్తుందని సర్వే అంచనా వేసింది. అధికార వైఎస్సార్‌సీపీ కేవలం 49 సీట్లకే పరిమితం కానుందని తేల్చింది. 22 నియోజకవర్గాల్లో నువ్వా-నేనా అన్నట్టుగా గట్టి పోటీ ఉంటుందని విశ్లేషించింది. ఇక ఎంపీ స్థానాల విషయానికి వస్తే టీడీపీ-జనసేన కూటమి 18 స్థానాలను కైవసం చేసుకుంటుందని సర్వే లెక్కగట్టింది. వైసీపీకి 7 స్థానాలు వస్తాయని పేర్కొంది. టీడీపీ- జనసేన కూటమికి ఓటింగ్ షేర్ భారీగా పెరగడం ఖాయమని 'పయనీర్ పోల్ సర్వే పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో సర్వే చేపట్టామని, వేలాదిమంది అభిప్రాయాలను సేకరించినట్టు వెల్లడించింది. మొత్తంగా ఇప్పుడు గట్టి పోటేనే ఎదుర్కోబోతున్నారు. బిజెపి కూడా టిడిపి కూటమిలో చేరడంతో జగన్ ముప్పేటా విమర్శలు ఎదుర్కోక తప్పదు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# కీడాకోలాలో ఎస్పీ పాట రీ క్రియేట్



**వివాదం సర్దుకుందన్న తరుణ్ భాస్కర్**

తమ అనుమతి లేకుండా గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పాటను రీక్రియేట్ చేయడంపై ఆయన తనయుడు ఎస్పీ చరణ్.. 'కీడా కోలా' దర్శకుడు తరుణ్ భాస్కర్, మూవీ టీమ్‌పై న్యాయపరమైన చర్యలకు దిగినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఓ సినిమా కార్యక్రమంలో పాల్గొన్న తరుణ్ భాస్కర్ ఈ వివాదానికి వివరణ ఇచ్చారు.. 'కీడాకోలా'లో ఏఐ టెక్నాలజీ ద్వారా ఎస్పీ బాలు వాయిస్ వాడటంపై ఆయన కుమారుడు చరణ్ మీకు లీగల్ నోటీసులు పంపించారని వార్తలు వచ్చాయి. నిజమేనా?' అని విలేకరి ప్రశ్నించాడు. ఇద్దరి వైపు నుంచి కమ్యూనికేషన్ గ్యాప్ ఏర్పడింది. మనకున్న గొప్ప కళాకారులను గౌరవిస్తూ ప్రేక్షకులను అలరించే విధంగా ఏదైనా వినూత్నంగా చేయాలని ప్రతి ఒక్కరూ తాపత్రయ పడుతుంటారు. అమర్యాద పరచాలనే ఉద్దేశం ఎవరికీ ఉండదు. అగ్ర నటీనటులతో వాణిజ్య చిత్రాలు చేయాలని నేనెప్పుడూ అనుకోలేదు. అలాంటి మనస్తత్వం లేదు. ఏదైనా కొత్తగా చేయాలనుకున్నాం. కృత్రిమ మేధకూ కొన్ని పరిమితులున్నాయి. ఇప్పుడున్న రోజుల్లో చాలా ఉద్యోగాలు రిస్క్‌లో పడ్డాయి. రేపు ఏం జరుగుతుందో తెలియదు. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న వాటిని గౌరవిస్తూ కొత్తగా ఏదైనా క్రియేట్ చేయాలి. ఈ క్రమంలోనే కమ్యూనికేషన్ గ్యాప్ తలెత్తి ఉండొచ్చు. కానీ.. ఇప్పుడంతా సర్దుకుంది. సమస్యను పరిష్కరించాం అని తరుణ్ భాస్కర్ బదులిచ్చారు. చైతన్యరావు, రాగ్ మయూర్, బ్రహ్మానందం, జీవన్ కుమార్ ప్రధాన పాత్రధారులుగా దర్శకుడు తరుణ్ భాస్కర్ 'కీడా కోలా' తెరకెక్కించారు. గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అంతటా మంచి టాక్ సొంతం చేసుకుంది. క్రైమ్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రంలోని ఓ సన్నివేశంలో ఏ.ఐ. సాయంతో దివంగత ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గాత్రాన్ని రీక్రియేట్ చేశారు. దీనిపై ఎస్పీ చరణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కుటుంబసభ్యుల నుంచి అనుమతి తీసుకోకుండా ఇలా చేయడం నేరమని, తరుణ్ భాస్కర్, మూవీ టీమ్‌కు లీగల్ నోటీసులు పంపించినట్లు కొన్ని రోజుల క్రితం కథనాలు వెలువడ్డాయి.

# రామ్‌చరణ్ మూవీలో బిగ్‌బి



ఆర్ఆర్ఆర్ లాంటి గ్లోబల్ సక్సెస్ తరువాత వరుసగా అన్నీ క్రేజీ ప్రాజెక్టులను ఒకే చేస్తున్నాడు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్. ప్రస్తుతం ఆయన తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్‌తో గేమ్ ఛేంజర్ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. పొలిటికల్ బ్యాక్డ్రాప్ లో కమర్షియల్ ఎంటర్‌టైనర్ గా వస్తున్న ఈ సినిమా బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ సినిమా దీపావాళి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఇక ఈ సినిమా తరువాత చరణ్ ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబుతో ఓ సినిమా చేస్తున్నాడు. రూరల్ స్పోర్ట్స్ బ్యాక్డ్రాప్ లో వస్తున్న ఈ సినిమాలో శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్నారు. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా లెవల్లో రానున్న ఈ సినిమాపై కూడా ప్రేక్షకుల్లో హైప్ నెక్స్ట్ లెవల్లో ఉంది. అందుకు తగ్గట్టుగానే స్టార్ కాస్ట్ ను తీసుకుంటున్నారు మేకర్స్. ఇప్పటికే ఈ సినిమాలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయం ఆయనే స్వయంగా ఓ ఇంటర్వ్యూలో ప్రకటించారు. తాజాగా ఈ సినిమాలో మరో పాన్ ఇండియా స్టార్ కూడా యాడ్ కాబోతున్నాడట. ఆ స్టార్ మరెవరో కాదు బిగ్ బి అమితాబ్ బచ్చన్. అవును.. ఈ సినిమాలో మరో కీ రోల్ కోసం బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ ను తీసుకోనున్నారట. ఇప్పటికే ఈ పాత్రకు సంబంధించి ఆయనతో చర్చలు కూడా ముగిశాయని, పాత్ర నచ్చడంతో అమితాబ్ కూడా వెంటనే ఒకే చెప్పేశాడని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ న్యూస్ ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. అమితాబ్ రాకతో ఖీఅ16 అంచనాలు మరింత పెరుగుతున్నాయి. ఆస్కార్ విజేత ఏఆర్ రహమాన్ సంగీతం అందించనున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మార్చ్ 22 నుండి మొదలుకానుంది అని సమాచారం. మరి భారీ స్టార్ కాస్ట్ తో వస్తున్న ఈ సినిమా ఎలాంటి విజయాన్ని అందుకోనుందో చూడాలి.



# మరోమారు విక్రమ్ దర్శకత్వంలో నితిన్

యూత్ స్టార్ నితిన్‌కు ప్రస్తుతం బ్యాడ్ టైం నడుస్తోంది. ఈ మధ్య ఆయన చేసిన సినిమాలేవీ ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేదు. అప్పుడెప్పుడో భీష్మ సినిమాతో కెరీర్ లో బ్లాక్ బస్టర్ అనుకున్న నితిన్ ఇప్పటివరకు సరైన హిట్ కొట్టలేకపోయాడు. మధ్యలో వచ్చిన మ్యాస్ట్రో కాస్త పరవాలేదనిపించినా.. ఆతరువాత వచ్చిన మాచర్ల నియిజకవర్గం, ఎక్స్?ట్రా ఆర్డినరీ సినిమాలు డిజాస్టర్ గా నిలిచాయి. దాంతో తన తరువాతి సినిమాల విషయంలో కాస్త ఆచితూచి అడుగులు వేస్తున్నాడు నితిన్. ఈ నేపథ్యంలోనే తన నెక్స్ట్ సినిమా కోసం క్రేజీ కాంబోను సెట్ చేసుకున్నాడు నితిన్. ఈమధ్యే హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అనుకున్న నిర్మాత నిరంజన్ రెడ్డి బ్యానర్ లో నెక్స్ట్ సినిమా చేయనున్నాడు. ఈ ప్రాజెక్టు కోసం తన ప్రియమైన దర్శకుడు విక్రమ్ కె కుమార్ ను సెలెక్ట్ చేసుకున్నాడట. గతంలో కూడా నితిన్ వరుస ఫ్లాప్స్ లో ఉన్నప్పుడు ఇష్క్ సినిమాతో మెమరబుల్ హిట్ అందించాడు దర్శకుడు విక్రమ్. ఇప్పుడు మరోసారి తన కెరీర్ ను సెట్ చేసే భాధ్యతను విక్రమ్ చేతిలో పెట్టాడు నితిన్. ఇక విక్రమ్ కె కుమార్ అంటే వినూత్న సినిమాలకు కేరాఫ్. అలా వచ్చినవే మనం, 24, రీసెంట్ గా దూత వంటి సినిమాలు. ఇపుడు మరోసారి నితిన్ సినిమా కోసం కూడా సరికొత్త కథను సిద్ధం చేశాడట విక్రమ్. దీనికి సంబంధించిన కథా చర్చలు కూడా ఇప్పటికే పూర్తయ్యాయని, ఇప్పటివరకు కనిపించని సరికొత్త పాత్రలో నితిన్ కనిపించన్నాడని టాక్. ఈ సినిమాను నిర్మాత నిరంజన్ రెడ్డి కూడా చాలా ప్రత్యేకంగా తీసుకున్నారట. కాబట్టి.. హిట్ కాంబోలో వస్తున్న ఈ సినిమాతో నితిన్ తన కెరీర్ ను సెట్ చేసుకుంటాడా అనేది చూడాలి.

# వివాహబంధంలోకి మీతా రఘునాథ్

చిత్రపరిశ్రమలో ఈ ఏడాది పెళ్లి బాజాలు కాస్త ఎక్కువగానే వినిపిస్తున్నాయి. రకుల్ ప్రీత్ సింగ్, నటాషా దోషి, కృతికర్భందా వంటి కథానాయికలు ఇటీవల వైవాహిక బంధంలోకి అడుగుపెట్టగా.. తాజాగా ఆ జాబితాలోకి మరో యువ నటి చేరింది. 'గుడ్‌నైట్' తో విజయాన్ని అందుకున్న కోలీవుడ్ భామ మీతా రఘునాథ్. రొమాంటిక్ కామెడీగా రూపొందించిన ఈ చిత్రంలో ఆమె నటనకు సినీ ప్రియులు మనసు పారేసుకున్నారు. ఆమె వివాహబంధంలోకి అడుగుపెట్టారు. జీవిత భాగస్వామితో కలిసి దిగిన ఫొటోలను తాజాగా ఇన్‌స్టాలో షేర్ చేశారు. 'నా హృదయం' అని రాసుకొచ్చారు. దీనిపై నెటిజన్లు స్పందిస్తూ.. కొత్త జంటకు శుభాకాంక్షలు చెబుతున్నారు. తన భర్త పేరేంటి? వివాహం ఎప్పుడు జరిగింది? అనే విషయాలను మాత్రం వెల్లడించలేదు. మీతా సొంతూరు ఊటీలో కుటుంబసభ్యులు, సన్నిహితుల సమక్షంలో వివాహం జరిగినట్లు సమాచారం. మరోవైపు, 'గుడ్‌నైట్' చిత్రానికి గాను ఉత్తమ నటిగా ఆమె జె.ఎఫ్.డబ్ల్యూ మూవీ అవార్డును సొంతం చేసుకున్నారు.



Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com